# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శుక్రవారం 14 మార్చి 2025

DIGITAL EDITION


# మోసం చేసి నా పార్టీని విలీనం చేసుకున్నారు

## విజయశాంతి సంచలన వ్యాఖ్యలు..



ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ, బీఆర్ఎస్?కు తాను సేవలు అందించానని, ఆ పార్టీలు సరైన నిర్ణయాలు తీసుకోలేదు కాబట్టే వాటిని వీడినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి చెప్పారు.తన పార్టీని విలీనం చేయించుకుని మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి మాట్లాడుతూ..”ఎమ్మెల్సీగా బీఆర్ఎస్, బీజేపీ నేతల బండారం బయటపెడతానని భయం అవుతోందా?. నా వల్ల హార్ట్ ఎటాక్ వస్తుందని భయపడుతున్నారా?. నా పార్టీని విలీనం చేయించుకుని నన్ను మోసం చేశారు. విజయశాంతికి, తెలంగాణకి సంబంధం ఏంటని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. నాకు, తెలంగాణకు సంబంధం లేదా?. నేను తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు టీడీపీలో కేసీఆర్ ఉన్నారు. తెలంగాణ కేసీఆర్ సొత్తు కాదు. తెలంగాణ రాష్ట్ర సాధనకు నా వంతు కృషి చేశా. తెలంగాణ ఇస్తున్న సమయంలో కేసీఆర్ పార్లమెంటులో లేరు. కేసీఆర్ తన దొరబుద్ధి నిరూపించుకుంటున్నారు. దొరలు ఓటేస్తేనే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారా?. నింద వేయడం కాదు నిరూపించాలి. నేను గట్స్ ఉన్న మహిళని. ప్రతిరోజూ నన్ను అవమానించారు.హింసపెట్టి పార్టీని విలీనం చేయించుకున్నారు. ఇద్దరి ఆశయం తెలంగాణ రాష్ట్రం అయినప్పుడు రెండు పార్టీలు ఎందుకని అనుకున్నాం. ఏడు లక్షల కోట్ల అప్పు ఎలా అయ్యిందో విడిచిపెట్టకుండా కేటీఆర్ ని అడగాలి అన్నారు.

# ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల కోసం నామినేషన్ దాఖలు చేసిన ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవమైంది.అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్ నుండి ముగ్గురు, సీపీఐ నుండి ఒకరు, బీఆర్ఎస్ నుండి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. వారికి పోటీగా మరో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్స్ దాఖలు చేసినప్పటికీ వారి పత్రాలు నిబంధనలకు అనుకూలంగా లేకపోవడంతో ఎన్నికల అధికారి వాటిని తిరస్కరించారు. గురువారం సాయంత్రం5 గంటలతో ఆ గడువు ముగిసింది. దీంతో నామినేషన్స్ దాఖలు చేసిన వారి ఎన్నిక ఏకగ్రీవమైనట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ నుండి విజయ శాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ ఎమ్మెల్సీలుగా శాసన మండలిలో అడుగుపెట్టనున్నారు. అలాగే సీపీఐ నుండి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ పార్టీ నుండి దాసోజు శ్రవణ్ కుమార్ ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు.



# తప్పుడు సమాచారాన్ని నమ్మొద్దు

ప్రజా గొంతుక డెస్క్ గ్రూప్ 1 నియామకాలకు సంబంధించి తప్పుదోవపట్టించే సమాచారాన్ని నమ్మవద్దని అభ్యర్థులకు టీజీపీఎస్సీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.




# త్వరలోనే ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజా గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం వీజే కాలేజీ వద్ద బైపాస్ సర్వీస్ రోడ్డులో టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సన్ ఫ్లవర్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.



ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సన్ ఫ్లర్ హ్యాండ్ లూమ్స్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి చేనేత చీరను కొనుగోలు చేశారు.ప్రభుత్వ, చెరువు, కొండ పోరంబోకు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న వారికి పట్టాల పంపిణీ కసరత్తు ప్రారంభమైంది. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. కార్పోరేట్ హాస్పిటల్ కు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తాం. ఇప్పటికే డిజైన్లు ఖరారయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

# రేవంత్ అన్న చెప్పింది అక్షర సత్యం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంతన్న చెప్పింది అక్షర సత్యమని, దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించకపోవడం తగదని ఏపీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల అన్నారు. కేంద్రం తీసుకొస్తున్న డీలిమిటేషన్ విధానంపై దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయంగా దుమారం రేగుతోంది.దీనిపై పార్లమెంట్ లో సైతం తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ విధానంపై దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని తమిళనాడు సీఎం స్టాలిన్ పిలుపునిస్తున్నారు. దీనిపై షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు సంచలన విషయాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె.. డీ లిమిటేషన్ ద్వారా సౌత్ స్టేట్స్ పై నిజంగా బీజేపీది ప్రతికారమేనని, దక్షిణాది రాష్ట్రాల్లో తన ప్రభావం లేనందుకే ఈ కక్ష్య సాధింపు చర్య అని మండిపడ్డారు. పార్లమెంట్ సౌత్ ప్రాతినిథ్యం తగ్గించే కుట్రలో తగ్గించే కుట్రలో భాగమని.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సీఎం రేవంత్ అన్న చెప్పిన మాటలు అక్షర సత్యమని తెలిపారు.



# తెలంగాణ రైజింగ్‌కు మద్దతు ఇవ్వండి..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణను ప్రగతి పథంలో నిలిపేందుకు, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.హైదరాబాదును అంతర్జాతీయ వేదికగా మార్చేందుకు చేపట్టిన ప్రాజెక్టులు, రాబోయే 25 సంవత్సరాల్లో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యాలు, ఈ క్రమంలో కేంద్ర సహకారం ఎంతో అవసరమని సీఎం వివరించారు. ముఖ్యంగా 2025లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్-గేమింగ్, వీఎఫ్ఎక్స్ తదితర అంతర్జాతీయ ఈవెంట్ల గురించి మంత్రి జైశంకర్ దృష్టికి తీసుకెళ్లారు.





## .మంగంపేట గ్రామం ప్రాథమిక పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం.

ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకత పెంచడానికి చేసుకుంటాం పిల్లలకు దృశ్య అదృశ్య ప్రత్యక్షంగా చూస్తూ బోధించడం చాలా అవసరం, పిల్లలకు చిన్నప్పటి నుండే ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా అలవాటు చేయాలి,పిల్లలు ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలంటే చదువుతోపాటు జ్ఞానం ఆరోగ్యం అలాధకరం చాలా ముఖ్యం, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా మల్దకల్ మండలం మంగంపేట గ్రామంప్రాథమిక పాఠశాలలో గురువారము విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంఘనంగాజరుపుకున్నారు. విద్యార్థిలే ఉపాధ్యాయుల వ్యవహరించి చక్కటి బోధన చేశారు. కార్యక్రమంలో డీఈవోగా లావణ్య,ఎంఈఓగాఇందుగా,హెడ్మాస్టర్గాశివకృష్ణ,ఉపాధ్యాయులుగా హరిత భార్గవి కృష్ణవేణి శిరీష అశ్వినివీరేశ్వరి,అజయ్,లక్ష్మీనారాయణ,శివ,తరగతిఉపాధ్యాయులుగా వారు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం జరిగింది.ఈ స్వయం పరిపాలనదినోత్సవంకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు,ఉపాధ్యాయులు లక్ష్మి విద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.



## . సద్దలోని పల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం.

-విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం సృజనాత్మకత పెంచడానికి చాలా అవసరం.-ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రతిభ పెంచడానికి తోడు పడతాయి.-ఇటువంటి కార్యక్రమాలు మూర్తిమత్వ భావాలను పెంపొందించడానికి విద్యార్థులకు అవసరం. .గద్వాల జిల్లా మార్చి 13( ప్రజా గొంతుక ):.

గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని సద్దలో నిపల్లి గ్రామంప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థినివిద్యార్థులుఉపాధ్యాయులుగాతెలుగు టీచర్ గా బి.లలిత ,ఆంగ్ల%శీ% టీచరుగా మీనాక్షి,గణితం టీచరుగా కె. శ్రీకృష్ణ,పరిసరాలవిజ్ఞానం టీచరుగా చందు, పి ఈ టి గా కె.మోహన్ కృష్ణ, హెచ్ఎంగా పి.శివకృష్ణ, ఎంఈఓగాశివకుమార్ లు,చాలాచక్కగాబోధించడం జరిగింది. విద్యార్థులను హెడ్మాస్టర్ నల్లన్న,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,శ్వేత, అరుణ కుమారి తోపాటుఅధ్యాపకులు,బుచ్చన్న,ప్రత్యేక బహుమతులుఅందజేయడం జరిగింది.

## మూడోరోజుకొనసాగుతున్నఎమ్మార్పీఎస్నిరసన దీక్ష

దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఎం ఈ ఎఫ్ నాయకులు పార్శపు ఏనూక మాదిగ.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార నిరసన దీక్షలు మూడవ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఎఫ్ నాయకులు పార్శపు ఏనుక మాదిగ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని తక్షణమే ఉద్యోగ నియమకాలు నిలిపి మాదిగ మాది గొప్పతనాలకు సమన్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థుల పట్ల పోలీసుల వైఖరి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చాలా దారుణమని కచ్చితంగా కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోక తప్పదని కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందని మాదిగల విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని రాజకీయ పతనం తప్పదని తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ఇచ్చిన మాట నిప్పుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ మండల అధికార ప్రతినిధి దోర్నాల అంజి ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మారపాక ఆశీర్వాదం మాదిగ వెంకన్న మాదిగ గద్దల పుల్లయ్య మాదిగ పాల్గొన్నారు.



## కేడిదొడ్డి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

పంటపొలాలను పరిశీలించిన కలెక్టర్,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం కొండాపురం, గువ్వలదిన్నె గ్రామాల్లో వరి పొలాలను గురువారం జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, వ్యవసాయ అధికారులతో కలిసి పర్యటించారు. ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు కింద పొలాలకు సాగు నీరందడం లేదనిరైతులుఅధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో కలెక్టర్ పర్యటించారు. ఆయకట్టు కిందా సాగు నీరందేలా చర్యలు తీసుకుంటామన్నారు.



## దోమల బెడదతో కాలనీవాసులు పరిష్కార దిశగా కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చి 13,

ఈరోజు రామచంద్రపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో ఉన్న శ్రీ కృష్ణ దేవాలయం పరిధిలో ఉన్న ఓపెన్ నాలా లో ఎంటొమొలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో దోమల బెడద తగ్గడానికి ఆయిల్ బాల్స్ ను స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు వాగులోకి ఎంటొమొలజి సిబ్బందితో కలిసి వదలడం జరిగింది.అనంతరం సాయంత్రం కాలనీ చుట్టూ ఫాగ్గింగ్ చెయ్యాలి అని,ప్రతి కాలనీ లో కాలనీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఫాగ్గింగ్ జరిపి దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలి అని ఎంటొమొలజి ఏఈ తిరుపతయ్య,సూపెర్వైసోర్ ఇజాజ్ లకు ఆదేశించిన కార్పొరేటర్.వారితో కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి,సత్యనారాయణ,కాశీనాథమ్,బలరాం,బాలు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకునిరవధిక నిరాహార దీక్షలు

ప్రారంభించిన తూరుగంటి అంజయ్య మాదిగ
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఈ నిరాహార దీక్షలను ఉద్దేశించి అంజయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎస్సీలలో ఉండే 58 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక వీరోచిత పోరాటాలు చేసి అనేకమంది మాదిగ బిడ్డలు వీర మరణం పొందిన విషయం సమాజానికి విధితమే ఇట్టి విషయంలో ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం జస్టిస్ చంద్ర చూడ్ నాయకత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనంఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమై నని ఆగస్టు 1న చారిత్రాత్మమైన తీర్పునిస్తూ వెంటనే రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగింది.అదే రోజు తెలంగాణ శాసనసభ సమావేశాల్లోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తాం భారతదేశంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీలలో ఉండేఅన్ని కులాలకు న్యాయం చేస్తామని.గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో ఆర్డినెన్స్ ను తీసుకొచ్చి ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు.రేవంత్ రెడ్డి మాలల మనువాదుల ఒత్తిడికి తలోగ్గి అక్టోబర్ నెలలో డీఎస్సీ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వటం జరిగింది.దీనివల్ల మాదిగ కులాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది.ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తాను చట్టం అయిన తర్వాత జీవో వచ్చేంతవరకు ఏ ఒక్క ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టనని కల్లబొల్లి మాటలు చెప్పిన ముఖ్యమంత్రి గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ స్ ఎక్స్టెన్షనల్ ఆఫీసర్ స్ ఈరోజు జూనియర్ లెక్చరర్స్ నియామక పత్రాలు దాదాపుగా 1600 మందికి అందజేస్తున్నాడు అంటే ఇది నిజం కాదా మాలల ఒత్తిడికి తలోగ్గి ప్రధానమైన పోస్టులన్నీ మాలలకి కట్టబెడుతున్నాడు అంటే మాట తప్పిన ముఖ్యమంత్రితక్షణమే రాజీనామా చేస్తావా లేదా లేకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి పునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వ మీద రేవంత్ రెడ్డి మీద అంజయ మాదిగ నిప్పులు చెరిగారు లేకపోతే తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకూడదని ప్రధాన డిమాండ్ తో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక నిరాహార దీక్షలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.ఈ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కేంద్రంలో మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీల ఆధ్వర్యంలో నిలవధిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి ఈ నిరాహార దీక్షలలో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ గాజుల నరసింహారావు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద గోపాలరావు మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కంచర్ల మోహన్ఎమ్మార్పీఎస్ మంచుకొండ గ్రామ అధ్యక్షులు ముంద ప్రభాకర్ మాదిగ దాసరి నాగభూషణం, నాదేండ్ల చిన్న పుల్లారావు, మాగంటి రాము పెనుగూరు ఏసోబు మంద శ్రీను, తడికమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు లేని వైద్యశాల

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ మండల కేంద్రంలో గల ఆయుర్వేదిక్ వైద్యశాల నందు వైద్యులు లేకపోవడంతో అక్కడికి వచ్చిన రోగులు నిరాశతో వెను తిరిగి వెళుతున్నారు. అక్కడ పనిచేసే ఫార్మర్సిస్ట్ పద్మావతిని కోర్స్ కంప్లీట్ చేయాలి అంతకు ముందు ఇచ్చిన మందులు ఇవ్వమని అడిగితే మందులు లేవని చెబుతున్నారు. ఈ విషయంపై ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఆరా తీయగా అక్కడ పనిచేసే వైద్యులు రాంప్రసాద్ 317 జీవో ప్రకారం తన సొంత జిల్లా అయిన సూర్యాపేటకు బదిలీ కావడం జరిగిందని. ప్రస్తుతం ఈ పోస్ట్ ఖాళీగా ఉందని నూతన వైద్యులు పర్మినెంట్గా ఇక్కడకు వచ్చేవరకు ఖమ్మం యునాని హాస్పటల్ వైద్యులు సుధాకర్ ని ఇక్కడ ఇన్చార్జిగా నియమించినట్లు తెలియ వచ్చింది. కనీసం మందుల సరఫరా కూడా లేకపోవడం చాలా బాధాకరం. ఇలా ఎందుకు జరిగిందని ఫార్మసిస్ట్ ని ప్రశ్నించగా మేము ఆర్ డి డి( రివిజినల్ డిప్యూటీ డైరెక్టర్ ) ప్రమీల దేవి ని మందులు పంపమని అడిగితే స్థానిక వైద్యుడు లేకుండా మందులు పంపటం కుదరదని చెప్పినట్లు తెలియజేశారు. ఈ హాస్పిటల్ లో ముఖ్యంగా అవసరమైన మెడిసిన్ లేకపోవడం చాలా బాధాకరం స్థానికంగా ఈ హాస్పిటల్ పరిధిలో చాలామంది చర్మ వ్యాధితో బాధపడుతున్నారు దీనికి సంబంధించిన మెడిసిన్ ఇక్కడ దొరకటం లేదు. ఉన్న మెడిసిన్ కూడా అయిపోవచ్చే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఒక ఫార్మసిస్ట్ పద్మావతి మరియు మేల్ నర్సింగ్ అలీ మియా ఇక్కడ పనిచేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందేలా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ : మార్చి 13



జగిత్యాల జిల్లా రాయికల్ మండల %డ% పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో తెంగాణా జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా స్థానిక హనుమన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తర్వాత స్థానిక ప్రభుత్వ హైస్కూల్ యందు పదవ తరగతి విద్యార్థిని, విద్యారులకు పరీక్షలకు సిద్ధమౌతున్న సందర్భంలో ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేసి రానున్న బోర్డు ఎగ్జామ్స్ లో మేరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల %డ% పట్టణ శాఖ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్ కుమార్, మండల %డ% పట్టణ కో- ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు ఎలుగందుల ఉదయశ్రీ,మారం పెల్లి రాణి, మండల ప్రధాన కార్యదర్శులు కొండపల్కుల రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్ , కన్నక మహేందర్,మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొల్లూరి వేణు, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్ ,నాయకులు ఆంత్రం శ్రీనివాస్,ఇంతియాజ్, శ్రీరాముల సత్యనారాయణ,ప్రతాప్ రెడ్డి, సంతోష్ రావు, వెంకటేష్ నాయక్, సుతారి తిరుపతి, బాబా, కిట్టు ,అలుపట్ల లక్ష్మణ్, భూక్య లక్ష్మీ , జలపతిరెడ్డి, నరేష్, శంకర్ నాయక్, మూజహిత్ ,బాపన్న,రాంచంద్రం, గణేష్, లక్ష్మణ్ ,వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటిన తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు.

ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు.పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులుశివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 13:




మెదక్ జిల్లా. చేగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తిఅవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లు కలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సెర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు.దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు.దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాడని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ. సర్వేర్ రవీందర్,శ్రావణ్,రాజేష్, ప్రవీణ్,గాంధీరాజ్,రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి ఆలయానికి విరాళంఅందజేసిన నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 13 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి తన వంతు సహాయంగా 51000 వేల రూపాయలు ఇస్తానని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా కి ముదిరాజ్ సంఘం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సోదరులందరూ పాల్గొనడం జరిగింది.




# రేవంత్ రెడ్డి అంబేద్కర్ అభయ హస్తం నిధులు ఈ బడ్జెట్ సమావేశం లోనే కేటాయించాలి

కేటాయించకుండా స్టేషన్ ఘనపూర్ కు వస్తే అడ్డుకుంటాం
దళిత హక్కుల పోరాట సమితి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్లో సమావేశం నిర్వహించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు సంఘీ ఎలేందర్,జన్ను రవి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పేరు మీద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి గత 14 నెలలుగా అంబేద్కర్ అభయస్థం గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.దళిత సామాజిక వర్గానికి సంబంధించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు ఎంపీ కావ్య తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి 16 తేదీకి ముందే అంబేద్కర్ అభయహస్తం గురించి మాట్లాడాలని ఈ బడ్జెట్ సమావేశల్లోనే అంబేద్కర్ అభయ హస్తంకు నిధులు కేటాయించాలని లేకుంటే ఈనెల16న స్టేషన్ ఘనపూర్ లో సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి రాచర్ల రాజేందర్,మంద నవీన్,ఠాకూర్ సునీత,వెల్పుకొండ నర్సింగరావు,మేకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు వేపించి నందుకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు ధన్యవాదాలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలని బస్టాండ్ చౌరస్తా నుండి దయానందనగర్ వెళ్లే మార్గంలో నూతనంగా సిసి రోడ్డు వేసినందుకు ఎమ్మెల్యే కె.పి వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి లకు సంబంధిత అధికారులకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలు నుండి ఈ రోడ్డు వేయడానికి కొంతమంది అడ్డంకులు సృష్టించారని ఎట్టకేలకు నాయకుల చొరవతో అధికారుల సహకారంతో సిసి రోడ్డును ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జైశ్రీరామ్ నగర్, దయానందనగర్, పాండుబస్తీ, సంతోష్ నగర్, రావుల స్వామి నగర్ తదితర బస్తీ వాసులు హర్షం వ్యక్తంచేశారు.రోడ్డు ఏర్పాటు విషయంలో స్థానికులందరూ ఐకమత్యంగా ఉండి సీసీ రోడ్డును ఏవిధంగా ఐతే సాధించుకున్నామో... అదేవిధంగా అందరూ ఐకమత్యంగా ఉంటూ అండర్ గ్రౌండ్ సమస్య ను కూడా పరిష్కరించుకోవాలని బస్తీ నాయకులు ఆశాభావం వ్యక్తంచేశారు.



# షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి...

కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించాలి...
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంప ప్రసాద్..
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ మంత్రి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు మంత్రి పదవి ఇవ్వాలని,45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్,ఆర్యవైశ్య జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గంప ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీ నేతగానే కాకుండా మెజారిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరిగిందని, కామారెడ్డి మరింతగా అభివృద్ధి కావాలంటే మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షబ్బీర్ అలికి ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తిచేసిన ఘనత ఉన్నదని అన్నారు. పార్టీలు మారిన వారికి పదవులు ఇస్తున్న అధిష్టానం పార్టీనే నమ్ముకుని ఉన్న వారిపైన సరియైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని అన్నారు.

# అధైర్య పడవద్దు అండగాఉంటాకూన శ్రీశైలంగౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా గురువారం నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి రాకేష్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించారు.ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గం ప్రజలు అధైర్య పడవద్దు అండగా ఉంటానన్నారు.ఎంతమంది కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రజా శ్రేయస్సే మా సంకల్పం అన్నారు.ఇంటింటికి ఇందిరమ్మ పాలన అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు..నియోజవర్గంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు హెూలీ సంబరాలుచేసుకున్నవిద్యార్థులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 13 :



శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా హెూలీ సంబరాలు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు జాజిరి ఆటలు ఆడి హెూలీ సంబరాల్లో రంగురంగుల కలర్లు చల్లుకొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామ దహనం నిర్వహించిన అర్చకులు

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా వంతుగా):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రం లోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో హెూలీ పండుగ సందర్భంగా గురువారం కామ దహనంనిర్వహించారు. ఆలయ అర్చకులు రమేష్, దీరేంద్రదాస్, శశాంక దాస్ ఆధ్వర్యంలో కాముడు భీముడు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ మాట్లాడుతూ.. మానవునిలో ఉండే అరిషడ్వర్గాలను రూపుమాపడానికి కామ దహనం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, శ్రీను, కృష్ణ, ధర్మన్న, రాములులు తదితరులు పాల్గొన్నారు.

# హీరో స్ప్లెండర్ నుంచి మరో కొత్త మోడల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ద్విచక్ర వాహన మార్కెట్లో ప్రముఖ కంపెనీ హీరో టాప్ ప్లేసులో ఉన్న సంగతి తెలిసిందే. ఆ కంపెనీ తయారు చేసే హీరో స్ప్లెండర్ మోటర్ సైకిళ్లకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువ.వాటిని మిడిల్ క్లాస్ పీపుల్ ఎక్కవగా కొనుగోలు చేస్తారు. అయితే హీరో స్ప్లెండర్ నుంచి త్వరలో కొత్త మోడల్ రాబోతుంది. రాబోయే 2025 స్ప్లెండర్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రధానంగా ఈ బైక్ లలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. వాటి గురించి తెలుసుకుందాం.దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న బైక్స్ లో హీరో స్ప్లెండర్ ఒకటి. దీని కొత్త మోడల్ త్వరలోనే రాబోతుంది. 2025 స్ప్లెండర్ ఫోటోలు అధికారిక లాంచ్ కు ముందే సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. కొత్త ఎడిషన్లో ముఖ్యంగా బ్రేకింగ్ పనితీరు మెరుగు పరిచేందుకు ముందు డిస్క్ బ్రేక్ను జోడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అంటే ఈ బైక్ ఫ్రంట్ డిస్క్ బ్రేక్ తో రాబోతుంది. ఇది 240ఎంఎం పరిమాణంలో ఉంటుందని అంచనా.ప్రస్తుతం హీరో స్ప్లెండర్ ప్లస్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. దీని ధర రూ.77,176(ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. డిస్క్ బ్రేక్స్ తో కూడిన కొత్త స్ప్లెండర్ ధర దాదాపు రూ.80వేలు ఉంటుందని అంచనా. ఇప్పటి వరకు రిలీజైన బైకుల్లో అత్యంత ఎక్కువ ఫీచర్లు కలిగిన స్ప్లెండర్ బైక్ ఇదే. ఇది ప్రస్తుతం టీవీఎస్ రేడియన్, బజాజ్ ప్లాటినా 100వంటి మోడల్స్?తో పోటీ పడుతుంది.కొత్త మోడల్ ఇప్పుడు క్యాండీ రెడ్ కలర్తో వస్తుంది. ఇది 2000ల నాటి ప్రారంభ మోడల్?ను గుర్తుకు తెస్తుంది. దీని అభిమానులకు గత జ్ఞాపకాలను అందిస్తోంది. మ్యాట్ యాషెస్ గ్రే కలర్ లో లభిస్తుంది. ఇది ప్రీమియం లుక్ని ఇస్తుంది. ఈ అప్ డేట్స్ బైక్ లుక్ ఎట్రాక్టిక్ గా చేస్తున్నాయి.ఈ అప్ డేట్స్ బైక్ లుక్ ఎట్రాక్టిక్ గా చేస్తున్నాయి. ఇంజిన్లో ఎలాంటి మార్పు చేయలేదు. ఇది వరకు ఉండే 97.2 సిసి ఎయిర్-కూల్డ్ సింగిల్-సిలిండర్ ఇంజిన్తో నడుస్తూనే ఉంది.ఈ ఇంజిన్ 8.02%రూ% పవర్, 8.05 ఎన్.ఎం పీక్ టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. తాజా ఓ.బి.డి2బినిబంధనలకు అనుగుణంగా ఉంటుందని చెబుతున్నారు.స్ప్లెండర్ ప్లస్, టీవీఎస్ రేడియన్ మోడళ్ల నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటుంది. దీని ధర రూ. 59,880 నుంచి ప్రారంభమవుతుంది. ధర విషయంలో బజాజ్ ప్లాటినా 100తో పోటీ పడుతుంది. టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్ తో సస్పెన్షన్ సెటప్ మారదు. వెనుక షాక్ అబ్జార్బర్లు మంచి రైడింగ్ అనుభూతిని కలిగిస్తాయి.ఈ బైక్లో ఫ్రంట్ డిస్క్ బ్రేక్ ఇంట్రడ్యూస్ తో డ్రమ్ బ్రేక్ సెటప్ కంటే మెరుగైన బ్రేకింగ్ పవర్ అందిస్తుంది. ఈ డెవలప్మెంట్ ఆధునిక సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువస్తుంది. ఇది అన్ని రకాల రోడ్ల మీద సురక్షిత ప్రయాణాన్ని అందిస్తుంది. స్ప్లెండర్ బైక్ చాలా ఏళ్లుగా మార్కెట్లో ఉంది. కాలానుగుణంగా ఈ బైక్ లో మార్పులు వస్తున్నాయి.

# భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడుతాయని పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్ సూచించారు..

ప్రజా గొంతుకు ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పి నపాక మండలం,గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్ర స్వామి తో కలిసి పరిశీలించారు. పనులు నాణ్యతగా, వేగవంతంగా చేపట్టాలని సూచించారు.వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు...

# పాపన్నపేట తైబజార్ వేలం

ప్రజాగొంతుక ( పాపన్నపేట మార్చ్ 13)




పాపన్నపేట గ్రామ ప్రజాప్రతినిధులు , గుత్తేదారులు, ప్రజలు అందరికీ తెలియజేయునది ఏమనగా తేదీ 17.03.2025 సోమవారం రోజున ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పి సురేష్ బాబు అధ్యక్షతన 2025 - 26 సంవత్సరంనకు గాను తై బజార్ మరియు గింజల మార్కెట్ కు సంబంధించి వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తిగల గుత్తేదారులందరూ పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు గ్రామపంచాయతీ పాపన్నపేట

# సైలెన్సర్ లేకుండా తిరిగే వాహనాలు సీజ్ చేయండి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



రోడ్లపై సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేయాలని సూరారం ట్రాఫిక్ పోలీసు సిఐ శ్రీనివాస్ కు పర్యావరణ ప్రేమికుడు సమాజిక కార్యాకర్త కోలా రవీందర్ ముదిరాజ్ రవిచారి తో కలిసి సూరారం కాలనీ మెయిన్ రోడ్లపై సైలెన్సర్ లేకుండా యువకులు ఓవర్ స్పీడ్ తో ప్రజలను భయ భ్రాంతు లను చేస్తున్నానరని ఈ సందర్భాల్లో చిన్నపిల్లలు భయపడి నిద్రలు లేకుండా ఆసుపత్రి పాలవుతున్నారని కావున ఇట్టి వారిని త్వరగా అరెస్టు చేయాలని వాహనాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేసారు. సిఐ స్పందిస్తూ త్వరలోనే దీనిపై స్పెషల్ రీలు పెట్టించి ఆరెస్టే చేస్తామని కోర్టుకు పంపిస్తామని తెలియజేయజేశారు. తదుపరి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని ఎవరైనా ఇటువంటి వాహనాలను కనబడితే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయాలని వెంటనే వారిని కోర్టుకు పంపీస్తామని సిఐ తెలియజేసాన్నారు.

# డిండి మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధుల మంజూరు

ప్రజా గొంతుక మార్చి 13 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని డిండి మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. ప్రతి ఏడాది వేసవి కాలంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామాలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఎమ్మెల్యే పంచాయతీ అధికారులతో చర్చించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో కొత్త మోటార్లను కొనుగోలు చేసి వేసవిలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడానికి చర్యలు చేపడతారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిత్యం తాగునీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడిగిన వెంటనే ఇంతటి సహాయాన్ని అందించినందుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగాపగిడిస్వరూప

ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి మార్చ్ 13)




మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మెదక్ పట్టణానికి చెందిన పగిడే స్వరూప ను స్టేట్ అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదగా జిల్లా అధ్యక్షురాలు అవుసుల భవాని చేతుల మీదగా గాంధీభవన్ లో నియామక పత్రంతీసుకోవడం జరిగింది,ఈ సందర్భంగా పగిడి స్వరూప మాట్లాడుతూ,ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, మాజీ శాసనసభ్యులు మల్కాజిగిరి మైనంపల్లి హనుమంతరావు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సహాయ సహకారాలు నాకు అందించినందుకు మహిళా కాంగ్రెస్ స్టేట్ అధ్యక్షురాలు సునీత రావు, మహిళా కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు భవాని నర్సాపూర్ పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మరియు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి ధన్యవాదాలు, తెలుపుతున్నాను.

# పాపన్నపేట మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు ఎండి సద్దాం హుస్సేన్ ఎంఏ బీఈడీ

ప్రజాగొంతుక( పాపన్నపేట మార్చ్ 13 )



పాపన్నపేట మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్, మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయత, సంతోషాల హరివిల్లుగా, శాంతి ప్రతిగా నిలిచే హెూలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిచారు.

# కాముని పూర్ణిమ హోలీ విశిష్టత,

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి,**
**రామచంద్రపురం మార్చి 13,**




'హోలీ' అంటే రంగులు చల్లుకునే పండుగ కాదు. కానీ ప్రస్తుతకాలంలో రంగుల పండుగగా స్థిరపడింది. ఈ పండుగ మహాభారతకాలం నుండే వాడుకలో ఉంది. ''హోలీక" అను స్త్రీ రాక్షస దేవత.ఈవిడ బ్రహ్మచే సృష్టించబడిన రావణాబ్రహ్మ సోదరి.ఈ హోలికను అందరూ దేవతగా కులదైవంగా పూజించేవారు. సంతానం లేనివారు ఈమెను పూజిస్తేసంతానవతులవుతారు.దీనికి ఒక కథ తెలుసుకుందాము.మహాభారతకాలంలో "బృహద్రధుడు" అను ఒకరాజు ఉండేవాడు. ఆ రాజులకు ఇరువురు భార్యలు. వారికి సంతానం లేకపోవుటచే హోలికను పూజించమని చెప్పారట. వారు హోలికారాక్షసి బొమ్మను గోడపై చిత్రించుకుని పూజలు చేశారట. వారు చేసిన పూజలు ఫలించి వారికి ఒక పండు లభించింది. ఇరువురు భార్యలు ఉన్నారు కనుక వారు ఆ పండును రెండు భాగములుగా చేసి భుజించినారట. సగం-సగం శరీరభాగాలతో వారికి శిశువులు కలిగారట. వారు అలా శిశువులను చూసి తట్టుకొనలేక ఆ రెండు శరీర భాగములు సంధిచేసి (అనగా అతికించి)ఒక్క ఆకారంగా చేశారట. ఆ శరీరమే జరాసంధుడు.ఈ హోలీ పండుగను సత్యయుగం నుండి జరుపుకుంటు న్నట్లుగా పురాణాలు తెలుపుతున్నాయి.'హోలీ' అంటే 'అగ్నిపునీత' అని అర్థం. ఈ పండుగ ప్రతి సంవత్సరం ఫాల్గుణమాసం పౌర్ణమిరోజున వస్తుంది. కనుక ఈ పండుగను 'హోలీ' కామునిపున్నమి', 'దోలికో త్సవం' అని కూడా పిలుస్తారు.హోలీ అంటే అసలు తత్త్వం మరచిపోయి కాలాను గుణంగా రంగులపండుగగా జరుపుకునే ఆనవాయితీకి ప్రజలందరూ అలవాటుపడ్డారు.కానీ భారతీయ సాంప్రదాయంలోని అసలుతత్త్వం తెలుసు కుందాం. దీనికి పురా ణాల ప్రకారం ఒక కథ ప్రచారంలో ఉంది. 'హిరణ్యకశివుడు' రాక్షసరాజు, అతని కుమా రుడు ప్రహ్లాదుడు. అతని ని విద్య కొఱకు ఆచా ర్యుల వద్దకు పంపుతాడు.కానీ అక్కడ ప్రహ్లాదుడు హరినామ స్మరణతోనే తన తోటి విద్యార్థులతో విద్యను అభ్యసించుచూ హరిభక్తిలో లీనమవు తాడు. అది తెలిసిన అతని తండ్రి హిరణ్యకశిపుడు తన పుత్రుని బ్రతిమిలాడి, బుజ్జగించి హరిభక్తిని విడనాడ మంటాడు. కానీ ప్రహ్లాదుడు హరినామస్మరణే జీవిత పర మార్థమని చెప్పి తండ్రిమాటను వినడు.హిరణ్యకశిపుడు హరివైరి. కనుక హరిని సేవించే తన కుమారుని తన శతృవుగా భావించి ప్రహ్లాదుని అంత మొందింపదలచి తన సేవకులను పిలిచి పిల్లవానిని వారికి అప్పగించి ఏనుగులతో తొక్కించడం. లోయలో పడ చేయడం, పాములతో కరిపించడం చేయిస్తాడు.కానీ ఆ సమయంలో కూడా హరిభక్తివీడక 'నారా యణ' నామస్మరణచేస్తూ ఉంటాడు ప్రహ్లాదుడు, విష్ణు మహిమ వలన అతనికి ఎటువంటి బాధ కలుగదు. అది గమ నించిన హిరణ్యకశిపుడు తనసోదరి హోలికను పిలి పించుతాడు. ఎందుకంటే హోలికకు వరప్రభావం వలన ఆమె వద్ద ఒక శాలువ' ఉంటుంది.ఆ శాలువ ఆమె ఒంటిమీద ఉన్నంతవరకు మం టలు ఆమెను అంటుకొనలేవు. అందువలన హిరణ్యక శిపుడు తన చెల్లితో ఇలా చెబుతాడు.'అమ్మా! హోలికా! నీవు నీ మేనల్లుడిని ఒడిలో కూర్చుండబెట్టుకుని చితిమీద కూర్చో! నీవు శాలువా కప్పుకో. నీకు మంటలు అంటవు. ప్రహ్లాదుడు కాలి బూడిదవుతాడు అని చెబుతాడు. ఆమె అన్న చెప్పి నట్లుగా చితి పేర్పించి ప్రహ్లాదుని తన ఒడిలో కూర్చుండ బెట్టుకుని, తానుమాత్రం శాలువాను కప్పుకుని చితికి నిప్పు పెట్టుమంటుంది. అత్తఒడిలో కూర్చున్న ప్రహ్లా దుడు ఏమీ భయపడకుండా నారాయణనామ స్మరణ చేస్తూ ఉంటాడు. విష్ణువు తన మాయచే హోలికశరీరంపై ఉన్న శాలువను ప్రహ్లాదుని శరీరంమీదకి వచ్చినట్లు చేస్తాడు.అప్పుడు హోలిక బూడిద అవుతుంది. ప్రహ్లాదుడు క్షేమంగా బయటకు వస్తాడు. ఆ రోజు హోలిక దహించ బడిన కారణంచేత ఈనాటికీ చాలా ప్రదేశాలలో ఊరి మధ్యలో పేరిచితిని పాత కర్రలతో మంటలు పెట్టి 'హోలికాదహనం' అని జరుపుకుంటారు.రాక్షసుల పరాక్రమం ఆ రోజుతో అంతమయినది అని సంతోషంలో జరుపుకొనే పండుగ.ఈ పండుగకు మరొకగాధ కూడా ప్రచారంలో ఉంది. తారకాసురుడనే రాక్షసుడు బ్రహ్మచే వరం పొంది. మదగర్వంతో దేవతలను బాధించుతూ ఉండేవాడు. ఆ బాధలు తట్టుకొనలేక దేవతలు విష్ణుమూర్తిని ఆశ్రయించగా అప్పుడు విష్ణుమూర్తి ఇలా చెబుతాడు. తారకాసురుడు శివుని కుమారుని చేతిలోనే మరణం పొందేటట్లు వరం పొందాడు. కానీ శివుడేమో విరాగిలా స్మశానాలలో తిరుగుతూ ఉంటాడు. కనుక మీరు ఎలా గైనా హిమవంతుని వద్దకు వెళ్ళి ప్రార్థించి పార్వతిని ఒప్పించి శివకల్యాణం జరిగేటట్లు చూడమని చెబు తాడు.విరాగిగా మారిన శివునిలో కోరికలు కలిగించడానికి అతనివద్దకు మన్మథుని పంపుతారు ఋషులు. శివునిపై మన్మథుడు కామమును ప్రేరేపించే పూలబాణం వేయిం చుతారు. ఆ బాణ ప్రభావం శివునిలో శారీరక వికార మును కలిగించగా ఆయన కోవంలో మన్మథుని చూశాడు.ఆ సమయానికి మన్మథుడు ఇంకా పూలబాణం చేతిలో పట్టుకునే ఉండటం గమనించి కోపముతో తన మూడవకన్ను తెరుస్తాడు.ఆ సమయంలో ఆ కంటినుండి వచ్చిన మంటలు సూర్యుని కిరణాలలో ఉన్న ఏదురంగులకాంతి మిళిత మైన ఆ మంటలధాటికి మన్మథుడు భస్మమైపోతాడు. అది గమనించిన మన్మథుని భార్య రతీదేవి శివుని ప్రార్థించగా కామదేవుడయిన మన్మథుని తిరిగి బ్రతి కించుతాడు. కానీ భౌతికంగా కనిపించడని, భౌతికకామం కంటే నిజమైన ఉద్రేకపూరితమయిన ప్రేమ ఆధ్యా త్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే కనిపిస్తాడని తెలియజేస్తాడు.ఆ ఏడురంగుల మంటలను గుర్తుచేసుకుంటూ రంగుల పండుగ క్రింద ఈ హోలీని జరుపుకుంటారు.శ్రీ కృష్ణునికి సంబంధించిన మరొక విషయంకూడా ఈ హోలీపండుగకు సంబంధించింది.బాలకృష్ణుని ఫాల్గుణమాసం పౌర్ణమిరోజునే ఊయలలో వేసినట్లు పురాణాలు తెలుపుతున్నాయి.అందువలన పశ్చిమబెంగాల్లో ఈ పండుగరోజున శ్రీకృష్ణుని ప్రతిమను ఊయలలోని వేసి 'డోలోత్సవం' జరుపుతారు. అందుకనే డోలికోత్సవం అనే పేరు కూడా వచ్చింది. ఈ హోలీపండుగరోజున యవ్వనంలో ఉన్న కృష్ణుడు గోపికలతో రాధతో కలసి రంగురంగుల పువ్వులతో ఆటలాడాడట.కృష్ణుడు పెరిగిన మధుర, బృందావనంలో 16 రోజుల పాటు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు."రంగ పంచమి" రోజున శ్రీకృష్ణునికి రాధపై ఉన్న ప్రేమను కొనియాడతారు.తల్లి యశోదతో శ్రీకృష్ణుడు తన శరీరం నీలివర్ణం, రాధశరీర ఎరుపువర్ణం గురించి ఫిర్యాదుచేశాడట. అందు కని కృష్ణునితల్లి యశోద రాధ ముఖానికి రంగులు పూసిందట.అందువలన అందరూ హోలీపండుగకు రంగులు పులుముకుంటారట.పూరీ జగన్నాథ్ జగన్నాథుడి ఆలయంలో కృష్ణుడు, రాధ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు జరిపి అత్యంత ఆనందంతో వేడుకలు జరుపుకుంటారు.మహారాష్ట్రలో హోలిక దిష్టిబొమ్మను దహనంచేసి, వీధులలో ఉదయం నుండి సాయంత్రం వరకు మంటలు వేస్తారు.కాశ్మీరులో సైనికులు రంగు రంగుల నీళ్ళను చల్లుకుంటూ పండుగ జరుపుకుంటారు.ఒకసారి కృష్ణుడు రాధ గ్రామానికి వచ్చి అక్కడ గోపిక లను ఆటపట్టించాడట. అది తప్పుగా భావించిన ఆ గ్రామ ప్రజలు కర్రలతో కృష్ణయ్యను వెంబడించారట.అప్పటినుండి హోలీ పండుగను 'లాఠ్మార్' అనే పేరుతో జరుపుకుంటారు.విలాసానాం సృష్టికర్రీ హోలికా పూర్ణిమా సదా,కాళిదాసమహాకవి ఈ హోలీ పండుగను వర్ణించుచూ సూర్యకాంతిలోని ఏడురంగుల కలయిక హోలీ అన్నాడట. రంగులు అంటే రాగరంజిత భావానలు అని అర్థం. అవి పాలు, వెన్న, నెయ్యి, తేనె రంగు రంగుల పూలు ఇలా స్వభావసిద్ధంగా ఉండాలి. అవి ఆరోగ్యకరమైనవిగా ఉండాలి. ఆనందమంటే ఆరోగ్యాన్ని ఇవ్వాలి. అది శారీరకంగా, మానసికంగా ఆధ్యాత్మికంగా కూడా. అంతే గానీ రసాయనాల రంగుల హోలీకాదు.రసాయనాల రంగులు ఆనందమును ఇవ్వకపోగా ఆనారోగ్యాన్ని ఇస్తాయి.అల్లసాని పెద్దన పౌర్ణమి వెన్నెల గురించి ఇలా అన్నాడు-వెలగడిమి నాడి వెన్నెల అలవడునే గాది బోయెన అమవస నిశితిన్ అంటే పౌర్ణమినాటి వెన్నెలను విడిచి బెట్టకుండా గాదెలలో దాచి ఉంచి అమావాస్యవరకు కూడా వెలుగునుంచుకోవాలని... అలాగే జీవితంలో పండుగలద్వారా మనం పొందే ఆనందం, మానసిక ఆనందంగా మలచుకోవాలని పెద్దనగారి ఉద్దేశ్యం.ఎలా అంటే ఈ పండుగను గాయన్, హసన్, జల్పన్ అన్నట్లుగా అంటే పాటలతో, నవ్వులతో, కాముని దహనంతో ఆనందంగా గడపాలని అర్థం.









## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించినఎంపీడీవో

**ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్**

బోనకల్ మండల కేంద్రంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రమాదేవి. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఉదయం ఏడు గంటల లోపే వచ్చి కూలీలకు నిర్దేశించిన కొలతల ప్రకారం పనిని పూర్తిచేసుకుని వెళ్లాలని సూచించారు. అలాగే సెక్రటరీ ఏపీఓ ఫీల్డ్ అసిస్టెంట్ లకు తగు సూచనలు చేశారు. కూలీలకు వాటర్ క్యాన్లు టెంట్ ఏర్పాట్లు ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. తదనంతరం మస్టర్ షీట్ పరిశీలించి హాజరు పట్టిక లో ఉన్న కూలీల పేర్లు పరిశీలించారు..

## మూడవ వ రోజు కొనసాగుతున్న ఎం ఆర్ పి ఎస్ రిలే నిరాహార దీక్షలు

**ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం**




వర్గీకరణ చట్టం తర్వాతే ఎలాంటి నోటిఫికేషన్ అయినా భర్తీ చేయండి ప్రస్తుత నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలి ఎం ఆర్ పి ఎస్ డిమాండ్ దీక్ష శిబిరానికి మద్దతు తెలియజేసిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు గారు నెలకొండపల్లి ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష మూడవరోజు కొనసాగుతుంది దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు మాదాసు.వెంకన్నమాదిగ మాట్లాడుతూరాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జీవోకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డాక్టర్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికను కులాల కూర్పులో లోపాలను సరిచేసి ఒకటి,రెండు,మూడు గ్రూపులుగా కాకుండా ఏబిసిడిలు గా వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నమాట ప్రకారం గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3 మరియు ఇతర పోస్టుల రిజల్ట్ లు ఇచ్చి నియామకాలను చేయటం వలన మాదిగలు తీవ్రంగా నష్టపోయారు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి లేకపోవడంను తీవ్రంగా ఖండిస్తూ ఈ రిలే నిరాహార దీక్షను చేయడం జరుగుతుంది. అదేవిధంగా జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ప్రత్యేకించి రెండు మంత్రి పదవులు ఇయ్యాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షను ప్రారంభించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఎస్పీ జిల్లా నాయకులు తోళ్ల వెంకన్న మాదిగ మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ పులిపాటి ప్రకాష్ మాదిగ ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎంఎస్పీ మండల నాయకులు వడ్లమూడి ప్రసాద్ మాదిగ కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా నాయకులు విహెచ్ పి ఎస్ బిసి మైనారిటీ మండల నాయకులుషేక్ సుబాను జి. శ్రీకాంత్ వేర్పుల సత్యం తదితరులు ఏ కార్యక్రమంలో పాల్గొన్నారు




# హెూలీ రంగేళి త్రివేణి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు ముందస్తుగానే హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా వాడే రంగులు రసాయన రహితంగా పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత కలిగి ఉండాలని ఆనందంగా పర్యావరణహితంగా హెూలీని జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హెూలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్ని రంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# . ఘనంగా శ్రీ హర్షిత స్కూల్ ల్లో స్వయంపరిపాలనదినోత్సవం.

విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం సృజనాత్మకత పెంచడానికి చాలా అవసరం.
ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రతిభ పెంచడానికి తోడు పడతాయి.
-ఇటువంటి కార్యక్రమాలు మూర్తిమత్వ భావాలను పెంపొందించడానికి విద్యార్థులకు అవసరం..గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 14( ప్రజా గొంతుక ):.

గద్వాల జిల్లా మల్దకల్ మండల్ కేంద్రంలోని శ్రీ హర్షిత స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం
విద్యార్థినివిద్యార్థులుఉపాధ్యాయులుగాతెలుగు,ఆంగ్ల%శీ%,గణితం,పరిసరాలవిజ్ఞానం,చాలా చక్కగాబోధించడం జరిగింది. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేతా రాణి , స్కూల్ డైరెక్టర్ రాజశేఖర్ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,ఉదయ్కుమార్,లీలావతి,రజిత, సానియా,ప్రత్యేకబహుమతులు విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.

# హెూలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోండి.

జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణ ప్రజలకు సిఐ వరగంటి రవి హెూలీ సందర్భంగా స్థానికులతో మరియు బిర్యానీ పాయింట్ సెంటర్ వారితో మాట్లాడి రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని మరియు హెూలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, సహజమైన రంగులతో హెూలీ ఆడుకోవాలని వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హెూలీ సంబరాలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.జమ్మికుంట పట్టణ ప్రజలకు సీఐ వరగంటి రవి హెూలీ మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.






# కవయిత్రి మొల్లమాంబ జయంతినిఅధికారికంగా నిర్వహించాలి

- కుమ్మర ( శాలివాహన ) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు
కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.

కవయిత్రి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కామారెడ్డి కుమ్మర ( శాలివాహన ) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కుమ్మరి రాములు, డకురి మోహన్ లు అన్నారు. కవయిత్రి మొల్ల 585 వ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి కుమ్మర ( శాలివాహన ) సంఘం సభ్యులతో కలిసి పూలమాలు వేసి మొల్లమాంబ సేవాలను స్మరించుకుని కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరులకు ప్రతి రాజకీయ పార్టీ రాజకీయ అవకాశాలు కల్పించాలని, కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారి కులవృత్తిని అభివృద్ధి చేసుకునేందుకు నిధులు విడుదల చేయాలన్నారు. ప్రస్తుతం ముందు ముందు జరగబోయే స్థానిక ఎన్నికలలో కుమ్మరులకు ప్రతి రాజకీయ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసిలకు స్థానాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సత్తయ్య ( రిటైర్డ్ టీచర్ ), డకురి ప్రవీణ్, కుమ్మరి యాదగిరి, కుమ్మరి కృష్ణ ( టీచర్ ), కుమ్మరి గోపాల్, కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి మధు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన...

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడ్,మాజీ ఎంపీపీ జె.విజయ కుమార్, గద్వాల్ జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా గొంతుక):

గద్వాలజిల్లాగట్టుమండలంఇందువాసిగ్రామంలోఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన 40 లక్షల సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు ఇందువాసి గ్రామంలో ఇంజమ్మ దేవాలయం నుండి గుట్ట కింది వరకు మంజూరి అయిన 40 లక్షల సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సిసి రోడ్డు వేయడం వల్ల ఇంజమ్మ దేవాలయం కువెళ్లేభక్తులకుచాలాఉపయోగకరంగాఉంటుందనిదేవాలయంఅభివృద్ధితోపాటుభవిష్యత్తులోవ ంచిపర్యాటకప్రాంతంగాఅభివృద్ధిచెందుటకుచాలాఅవకాశాలున్నాయన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సిసి రోడ్స్ వేయడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉంటుందని గ్రామాల్లో మంచి వాతావరణం పారిశుద్ధ్యం ఉంటాయని కావున గుత్తేదారు సకాలంలోమంచినాణ్యంతోకూడినరోడ్డువేయాలనిఉత్తేదారును ఆదేశించారు. ఇప్పటికేమండలంలో మంజూరైన సిసి రోడ్డు పనులను ఈ నెల చివరికల్లా అన్ని పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జె.బసవరాజ్ గౌడ్, జె.వీరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ దుల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ తిమ్మప్ప, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ గౌడ్, నాయిని మునెప్ప,రమేష్,నాగలదిన్నెనర్సింలు,నాయనిరామయ్య,రమేష్,అర్జును, మైబు కాజా,పెద్ద నరసప్ప,మేకల వెంకటేష్,మొద్దు గురుపాద,ముద్దు రాముడు, గంగం బాయ్బొడెన్న,తిమ్మప్ప లు,తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:13

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రంలో ని రామ్ నగర్ కాలనీలో బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరు సర్వేల సందర్భంగా డ్రైనేజీ వ్యవస్థ బాగా లేదని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం వల్ల గురువారం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీని శు భ్రం చేయడం జరిగింది




# భద్రాచల సీతారామ స్వామి సన్నిధికి చేర్చిన గోటితో కోటి తలంబ్రాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





చర్ల మండల భక్తులుకాలినడకన భద్రాచల సీతారామ స్వామి సన్నిధికి చేర్చిన గోటితో కోటి తలంబ్రాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భద్రాద్రి సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవానికి గోటితో కోటి తలంబ్రాలు ఒలిచిన భక్తులు.మన పాత చర్ల శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం నుంచి రఘు థియేటర్ పెద్ద బావి సెంటర్ శ్రీ ముత్యాలమ్మ తల్లి పోలీస్ స్టేషన్ మీదుగా నగర సంకీర్తనతో భక్తులు కాలినడకన జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భద్రాచల సీతారామ స్వామి సన్నిధికి గోటితో కోటి తలంబ్రాలు చేర్చారు.ఈ కార్యక్రమంలో.మచ్చ వీర్రాజు,గోరింట్ల వెంకటేశ్వరరావు,అయ్యంగిరి నాగేశ్వరావు,మడకం దేవయ్య,దొంతు త్రినాథరావు మన్విత,మచ్చ సత్యవతి,పుప్పాల వరలక్ష్మి,కేతన చక్రపాణి, పొనగంటి సౌజన్య,పుప్పాల లోహిత్,తనుకు తిరుపతమ్మ.తాళ్ళూరి వరలక్ష్మి, జలదని రాజేశ్వరి, మీసాల సరస్వతి,తోట భారతి,బొజ్జా రాధిక,మయూరి,తదితర చర్ల మండల భక్తులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు సన్మానం.

- సిపిఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను హైదరాబాద్ మగ్దూం భవన్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ నాయకులతో కలిసి చౌటుప్పల్ మండలం సిపిఐ కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి నెల్లికంటి సత్యం ను శాలువాతో సన్మానించారు.
అనంతరం పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో తేటతెల్లమైందని అన్నారు.

# మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

స్థానిక చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు కలిసి జయశ్రీ గార్డెన్ లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ డా,ఎం.సుమ హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం. సుమ మేడంమాట్లాడుతూ విద్యార్థులు తమలోని జ్ఞానాన్ని వెలికి తీస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఆట పాటలతో అలరించడం జరిగింది..



# ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను త్వరిత్తగతినపూర్తిచేయండి

– జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ (ఎల్ ఆర్ ఎస్) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించిన కలెక్టర్ గౌతమ్.గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డు ఆఫీసర్లతో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియపై ఆరాతీసి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ఏ విదంగా చేస్తున్నారు మొబైల్ ఆప్ ద్వారా అప్లికేషన్ నంబరు పేరు మొబైల్ నెంబర్ మొదలగు వివరాల ద్వారా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్దీకరణ కాపీలను వీలైనంత తొందరగా అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దాని వలన ప్రజల్లో నమ్మకం కలిగి మిగతా వారు కూడా రుసుము చెల్లించడానికి ముందుకొచ్చే అవాకారం ఉందని తెలిపారు.అప్లికేషన్లను క్రమబద్ధమైన మాపింగ్ చేసి ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్లు నిర్ణీత వ్యవధిలో నిర్ధేశించిన ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ నెల 31లోగా క్రమబద్దీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టరు ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్దికరణ దరఖాస్తుల పై పురోగతిని పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. హెల్ప్ డెస్క్ లో వచ్చే ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకొని సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సాంకేతిక సమస్యలద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ ఈ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు.వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ పద్దతిని అమలు పర్చడానికి కృషి చేయాలనీ అందుకు కాను తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ , బాచుపల్లి ఎమ్ఆర్ఓ ఫూల్ సింగ్ , మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లాలో కోటి తలంబ్రాల దీక్ష

ప్రజా గొంతుక గజ్వేల్



సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్ష నిర్వహిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ. అందులో భాగంగా రామకోటి పిలుపు మేరకు గురువారంనాడు మహబూబ్ నగర్ జిల్లా నవపేట మండలం పట్టణంలోని శ్రీ కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం నిర్వహించారు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి భక్తులందరు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి వారిలో ఉన్న రామభక్తిని చాటుకున్నారు.మొదటి సారిగా మా గ్రామానికి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ద్వారా భద్రాచల రామయ్య తలంబ్రాలు రావడం మేము పాల్గొనడం మా అదృష్టం అని భక్తులు కొనియాడారు.

# రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్




ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సిఈఓ ఆదేశించిన మేరకు సమావేశం వివరాలు, మినిట్స్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తూ, సిఈఓ కార్యాలయానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయాబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరి శివాలయం అర్చకులు విద్యార్థులకు పెన్నులు పంపిణీ.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం లోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో నేడు చిలుకూరు శివాలయం ఆలయ అర్చకులు సురేష్ పంతులుకోరిక మేరకు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ముందుగా మాన్ దొడ్డి ప్రభుత్వపాఠశాలవిద్యార్థులకు మరియు తనగల పాఠశాలలో, తాంద్ర పాడు గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు గాయత్రి శ్రీనివాసులు, బోయ వెంకట్రాములు,సప్తగిరి శ్రీనివాసులు, మద్దెల బండ శ్రీనివాసులు, రాజోలి రాజశేఖర్, రాము, రామాపురం భీమేశ్వర రెడ్డి బాధ్యతవహించిపెన్నులుపంపిణీచేశారు.రాష్ట్రవ్యాప్తంగా చిలుకూరి శివాలయం పూజారి సురేష్ పంతులు చేపట్టిన ఈకార్యక్రమాన్ని ఈ ప్రాంతంలో వీరందరూ బాధ్యత వహించి పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాల గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, రాష్ట్రనికి పేరు , ప్రఖ్యాతులు తేవాలని వారు కోరారు.మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు విస్తరిస్తామని సురేష్ పంతులు తెలిపారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 13, కొండమల్లేపల్లి.



కుమ్మరి శాలివాహన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు తోటపల్లి కిరణ్, కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము గార్ల ఆధ్వర్యంలో గురువారం కొండమల్లేపల్లి చౌరస్తాలో ప్రముఖ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్ల కుమ్మరి కులంలో ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో గోపవరం అనే గ్రామంలో కేసన శెట్టి కుటుంబంలో జన్మించిందని అన్నారు. తల్లి చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో తండ్రీ కేసన సంరక్షణలో ఆమె పెరిగింది అన్నారు. తండ్రి శివ భక్తుడు కావడంతో ఆమె చిన్నతనం నుండి దైవానుగ్రహంతో ముందుకెళ్లిందని ,తనకు శాస్త్రీయ విద్యతో కాకుండా భగవద్దత్తమైన వర ప్రసాదం వల్లనే కవిత్వంలో రాణించిందన్నారు. సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులో సరళమైన భాషలో రాసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అప్పటినుండి మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు. మొల్లమాంబ 1440- నుండి 1530 కాలంలో 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవిగా ప్రాచుర్యం పొందిందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తన కవిత్వాన్ని చూపిందన్నారు .మొల్ల ఏ విధమైన సంప్రదాయ విద్యను నేరవకుండా దైవాంశ అనుగ్రహంతో రామాయణాన్ని తెలుగులో రాసిందని,అట్టి రామాయణం ఆరుకాండములలో ఎనిమిది వందల డెబ్బై పద్యాలతో రచింపబడిందన్నారు. తాను రచించిన రామాయణాన్ని ఆ కాలంలో కవుల లాగా మణులకు, మాణిక్యాలకు, కీర్తి ప్రతిష్టలకు అమ్ముకోలేదని సాక్షాత్తు శ్రీరామచంద్రుడికి అంకితం చేసిందన్నారు. ఆ రోజుల్లో వీర వనితగా అగ్రవర్ణాల చేతిలో అణిగిపోతున్న ,వివక్షకు గురవుతున్న వెనకబడిన జాతుల పక్షాన నిలబడి వారిని చైతన్యం చేసింది అని అన్నారు. అలాంటి గొప్ప కవి మా కుమ్మరి కులంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆ రోజుల్లోనే సనాతన ధర్మాన్ని ఎంతగానో ప్రచారం చేసిందన్నారు. కవి రత్న బిరుదు కూడా ఆమెకు లభించిందన్నారు. ఇటీవల భారత ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ కూడా ఆమె పేరున ఫోటోతో విడుదల చేయడం అభినందనీయమన్నారు. భావితరాలకు కవయిత్రి మొల్లమాంబ గారి చరిత్రను తీసుకెళ్తామని అన్నారు. అందరూ ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు. మహిళలపై వివక్ష చూపుతున్న ఆ రోజులలో ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని గుర్తింపు పొందిన వీరవనితను ప్రస్తుత మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి , మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి యాదగిరి, తోటపల్లి కలమ్మ, బొడ్డుపల్లి ధనమ్మ, తోటపల్లి శ్రీను ,బొడ్డుపల్లి రమేష్ గణపురం రాంబాబు, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల జంగయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి నిరంజన్, గణేష్ ,బొడ్డుపల్లి నరేష్, నాగేష్ ,వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# .స్వచ్ఛ గద్వాల లక్ష్యంగా పారిశుద్ధ్య సదుపాయాలను మెరుగుపరిచి...

పట్టణాన్ని శుభ్రమైన వాతావరణంతో అభివృద్ధి చేయాలని...
జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 13( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో గురువారం గద్వాలమున్సిపాలిటీలో పలు వార్డులను సందర్శించి, పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచేలా శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.తదుపరి, కేటీ దొడ్డి మండలంలోని కుచినెర్ల గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నర్సరీల నిర్వహణ, పరిశుభ్రతలను పరిశీలించారు. గ్రామాల్లోపారిశుద్ధ్య పరిరక్షణపై అధికారులకుస్పష్టమైన దిశానిర్దేశంచేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్దశరథ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# మౌళిక గణిత భాష సామర్ధ్యానికి ఆర్ట్ ఫిషియల్ జోడిస్తే అద్భుత ఫలితాలు సాధించావచ్చు. విద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ. యోగితా రాణా. కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ లో వెల్లడి

కామారెడ్డి ప్రజాగొంతుక.



మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ ఎల్ ఎన్ ) తో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ని జత చేయడం వల్ల అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి యోగితా రాణా పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, గుణాత్మక విద్య సమన్వయకర్తలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆమె మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఏఐ ఆధారిత ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశం తర్వాత కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో 26 ప్రాథమిక పాఠశాలలను ఏఐ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ లను ఈ నెల 15వ తేదీన ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలియజేశారు. ఎంపిక చేయబడిన ప్రతి ప్రాథమిక పాఠశాల సమీపంలోని ఉన్నత పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించుకొని ఓ.క ఉపాధ్యాయుడికి బాధ్యత అప్పగించి విద్యార్థులకు ఏ ఐ ఆధారిత విద్యాబోధన చేయాలని సూచించారు. ఇందుకు కావలసిన మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చుకొని ఎంపిక చేయబడిన పాఠశాలల్లో కార్యక్రమం ప్రారంభించాలని ఆయన సూచించారు. హై స్పీడ్ ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్ ఫోన్స్ సమకూర్చుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, గుణాత్మక విద్య సమన్వయకర్త వేణుగోపాల్ పాల్గొన్నారు.

# రబీ(202425)సీజన్‌వరిధాన్యంకొనుగోలుకేంద్రాల లో ఏర్పాట్లు చేయాలి.జిల్లా అదనపుకలెక్టర్.విక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



రబీ 2024-25 సీజనులో వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, పోలీసు, రవాణా, మార్కెటింగ్, సహకార, తదితర శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రబీ సీజన్ లో 2,61,110 ఎకరాలలో రైతులు వరి ధాన్యం సాగు చేసారని, ఇందులో 57,445 ఎకరాలలో సన్నరకం, 2,03,665 ఎకరాలలో దొడ్డు రకం వరి రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఇందులో 4,88,796 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం , 1,32,121 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ఉత్పత్తి వస్తుందని తెలిపారు. జిల్లాలో వరి కొనుగోళ్లకు 424 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో 27 కేంద్రాలు మహిళా సంఘాలు, 397 కేంద్రాలు పాక్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సన్న రకాల వారి కొనుగోలుకు 63 కేంద్రాలు, 334 కేంద్రాలు దొడ్డు రకం వరి కొనుగోళ్లు చేయనున్నట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్, ఆటోమేటిక్ వరి ధాన్యం శుభ్ర పరచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, తూకం వేసే స్కేల్, పాడి డ్రయ్యేర్స్, గన్నీ సంచులు, తదితర వాటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత ఖరీఫ్ లో ఎదురైనా సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అవసరమైన ఏర్పాటు, కేంద్రాల పెంపు చేయాలని సూచించారు. ధాన్యం రవాణాలో అంతరాయం కలుగకుండా వాహనాలు సమకూర్చాలని తెలిపారు. మే చివరి వారంలో వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. వాతావరణ పరిస్థితుల వివరాలు రైతులకు వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు

పోలీస్ కమిషనర్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ మున్నేరు రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మద్యం దుకాణాలు, బార్లు బంద్ హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు(వైన్ షాప్స్) బార్ అండ్ రెస్టారెంట్లలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బూడిద గుమ్మడికాయ రసాన్ని రోజూ తాగడం వల్ల కలిగే 5 ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు......

తెల్ల గుమ్మడికాయ ప్రయోజనాలు....
కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్



1.బరువు తగ్గడంలో సహాయపడుతుంది :-బూడిద గుమ్మడిలో చాలా తక్కువ క్యాలరీ కంటెంట్ మరియు చాలా నీరు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, దాని వినియోగం వేగంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది కాబట్టి మీ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. 2.శరీరాన్ని చల్లగా ఉంచుతుంది :-బూడిద గుమ్మడి కాయ వేసవి కాలంలో ఉత్తమమైనది, ఎందుకంటే ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. ఆల్కలీన్ ఫుడ్ కావడంతో, ఇది హానికరమైన రసాయనాల ప్రభావాలను తటస్థీకరిస్తుంది, అజీర్ణం మరియు అల్సర్‌లను నివారిస్తుంది. 3.శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది :- చాలా మంది ప్రజలు చెడు జీవనశైలిని గడుపుతారు, అటువంటి పరిస్థితిలో బూడిద గుమ్మడి కాయ రసం మీకు మాయాజాలం కంటే తక్కువ కాదు. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది, హానికరమైన టాక్సిన్‌లను తొలగిస్తుంది మరియు మూత్రాశయం పనితీరును మెరుగుపరుస్తుంది. 4.పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :- వైట్ పెథా మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది, ఇది జీర్ణక్రియ, మలబద్ధకం మరియు ఇతర కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది మరియు మీ ప్రేగులను శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచుతుంది. 5.శక్తిని పెంచుతుంది తెల్ల పెటాలో కాల్షియం, జింక్, ఫాస్పరస్ మరియు థయామిన్ మరియు రైబోఫ్లావిన్ వంటి విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి, ఇది శక్తిని పెంచుతుంది మరియు అలసటను తొలగిస్తుంది.ఇట్లు,మీ ఆయుర్వేద వైద్యులుడాక్టర్. శివశంకర్. 8978621320



# స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణికివినతిపత్రంఅందేజేసిన

బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి- బంటు కవిత,ఐ-ఎస్సీ జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ మార్చి:13

నల్గొండ పట్టణంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణిని మర్యాదపూర్వకంగా కలిసి,ఇద్దరు ఆడపిల్లలు కలిగి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి బాలికా సంరక్షణ పథకం కింద డబ్బులు జమ చేయలేదు, 20 సంవత్సరాలు గడుస్తున్న వారి అకౌంట్లో డబ్బులు వేయలేదు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినట్టు కార్యక్రమానికి న్యాయం జరగట్లేదు బాలికలకు న్యాయం జరగట్లేదు, బాలికలకు వెంటనే ఆ డబ్బులు అకౌంట్లో జమ చేయాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా,వినత పత్రం ఇవ్వడం జరిగింది

# ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగ నియమకాలు విడుదల చేయాలి

-ఆగ మేఘాల మీద ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ఫలితాలను విడుదల చేయుటలో ఆంతర్యం ఏమిటి
గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి
ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయుట ను వ్యతిరేకిస్తూ ఎండి శంషుద్దీన్,ఎమ్మెస్పీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరుకున్నాయి ఈ యొక్క దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతున్న ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస మాదిగ మరియు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ గార్లు పాల్గొని మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను తేదీ 01-08-2024 రోజున వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగింది అదే రోజు అసెంబ్లీ సమావేశలు జరుగుతుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ యొక్క విషయాన్ని తెలుసుకొని నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని వారి డిమాండ్ సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉన్నామని కచ్చితంగా వర్గీకరణ చేస్తానని ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేయుట ను వ్యతిరేకిస్తూ ఎండి శంషుదిన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరుకున్నాయి ఈ యొక్క దీక్షలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతున్న ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను తేదీ 01-8-2024 రోజున వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగింది అదే రోజు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క విషయాన్ని తెలుసుకొని నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నాను అని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ న్యాయమైనది అని వారి డిమాండ్ సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉన్నామని కచ్చితంగా వర్గీకరణ చేస్తానని చెప్పడం జరిగినది తీర్పు వెలువడి ఆరు నెలల సమయం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వర్గీకరణ చేయకుండా మాలల ఒత్తిడికి తలొగ్గి వర్గీకరణ విషయాన్ని పక్కనపెట్టి ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తున్నారు కావున తక్షణమే ఉద్యోగ ఫలితాలను నిలిపివేసి వర్గీకరణ ద్వారా మాత్రమే ఉద్యోగ ఫలితాలకు విడుదల చేయాలని మరియు మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాదిగ హృదయాలలో తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలని ఈ సందర్భంగా దీక్షను ఉద్దేశించి మాట్లాడినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మండల ఉపాధ్యక్షులు లక్క శ్రీనివాస్. బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విప్లవ కుమార్. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ. విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నక్క రమేష్ మాదిగ. కురుసపల్లి ప్రణయ్ మాదిగ. కురుసపల్లి విజయ్ మాదిగ. కురుస పల్లి ప్రశాంత్ మాదిగ.వస్కుల ప్రభాకర్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు....

# ఎస్ఎస్ గ్రూపు వారి ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల మరియు విద్యాలయానికి ఎస్ ఎస్ గ్రూప్ సంస్థ యజమాని ఏలూరు రాము ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సక్కుబాయి ఏలూరు రాము కి తమ కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరు రాము మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను కానీ ఎండాకాలంలో బాలికలు డిహైడ్రేషన్ గురి కాకుండా మంచి వాటర్ బాగా తాగాలి మంచి ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో ఈ కళాశాలకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంబూరు నరసింహారావు తోటకూర శ్రీనివాసరావు, పాపారావు కళాశాల విద్యార్థినులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎం.జె.పి.టి.బీసీ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ప్రకటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ రామ్ సింగ్.ఏటీపీ ఫిరోజ్ సుల్తానా.డి.డబ్ల్యు.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరా నీకి 6,7,8.9వ తరగతిలో (ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు) ప్రవేశం కొరకు సమాచారము,మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, రామవరం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను 6,7,8,9వ తరగతులలో ఇంగ్లీషు మీడియం స్టేట్ సిలబస్ లో ఖాళీ సీట్లకు బిసి,ఎస్సి,ఎస్టి మరియు ఓ.సి.ఇబిసి అభ్యర్థుల నుండి ప్రవేశానికి దరఖాస్తులు కోరడమైనది. ప్రవేశ పరీక్ష తేది 20.04.2025, ఆదివారం నాడు ఉదయం 10.గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా జిల్లా కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడును.6వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024%-%25 సం.లో 5వ తరగతి చదివి ఉండాలి. 31/08/2025 నాటికి 12 సంవత్సరాలకు మించకుండా, 10 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సీఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.7వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం.లో 6వ తరగతి చదివి ఉండాలి. 31/08/2025 నాటికి 13 సంవత్సరాలకు మించకుండా, 11 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.8.వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం.లో 7వ తరగతి చదివి ఉండాలి. 31/08/2025 నాటికి 14 సంవత్సరాలకు మించకుండా,12 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.8.వ తరగతి లో ప్రవేశము కోరు విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-25 సం.లో 7వ తరగతి చదివి ఉండాలి. 31/08/2025 నాటికి 14 సంవత్సరాలకు మించకుండా,12 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.

# గాయత్రి పబ్లిక్ స్కూల్ లో ముందుగా హోలీ పండుగ సంబరాలు.

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ). 13 మార్చి 2025.










మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం , సాయి రెడ్డి పల్లి గ్రామంలో గల గాయత్రి పబ్లిక్ స్కూల్ లో, హోలీ పండుగను పురస్కరించుకొని పాఠశాలలోని పిల్లలు తమ స్నేహితులకు, రంగులతో హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి. విష్ణు బాబు మరియు ఉపాధ్యాయినీలు %వీ%. ప్రియాంక , %ు%. హేమ మరియు జీనతు, ,హైమద్, దేవేందర్ మరియు పిల్లలు పాల్గొన్నారు

# భగత్ సింగ్,రాజ్ గురు, సుక్ దేవ్ లను స్మరించుకుంటూ ఎస్ఎఫ్ఐ ర్యాలీ

ప్రజా గొంతుక కూకట్ పల్లి



భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి విప్లవాత్మక భావజాలాన్ని గుర్తుచేసేందుకు ఎస్ఎఫ్ఐ కూకట్పల్లి మండలం ఆధ్వర్యంలో ఒక భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై భగత్ సింగ్ నినాదాలతో ర్యాలీ గగనభేరి మోగించింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ....“భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్లు చూపిన త్యాగ మార్గం మనకెప్పటికీ ఆదర్శప్రాయమైనదని, విద్యార్థుల హక్కుల కోసం, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే విధంగా వీరి స్ఫూర్తిని మనం అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ కూకట్పల్లి మండల అధ్యక్షుడు నందీశ్వర్, కార్యదర్శి సుబ్బు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు సామాజిక న్యాయం, లౌకికవాదం, సమాజవాదం సిద్ధాంతాలను పాటిస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భగత్,జిల్లా కమిటీ సభ్యులు శ్రీమాన్, కూకట్పల్లి మండల కమిటీ సభ్యులు మహేందర్,ఆనంద్,మహేష్,ఆశిష్ రక్షిత్,మహేశ్వర్,వాసు,ప్రణయ్,కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ ఎం.ఎల్.సి గా ఏకగ్రీవం పట్ల బుడగం శ్రీనివాస్ హర్షం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం,ఉద్యమకారుడు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి ఎం.ఎల్.సి గా ఏకగ్రీవం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి.పి.సి.సి సభ్యుడు బుడగం శ్రీనివాస్..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..అనేక సంవత్సరాలు గా పార్టీ కోసం కష్టపడుతు,అధికార ప్రతినిధి హోదాలో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను వివిధ మాధ్యమాల ధ్వారా తన గళాన్ని విప్పిన అద్దంకి దయాకర్ కి ఎం.ఎల్.సి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని,పార్టీ కి విధేయుడిగా ఉంటు ఇటు ప్రజల్లో అటూ పార్టీ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడుగా అద్దంకి దయాకర్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందడం విశేషమ్ అని అన్నారు.అధే విధంగ అనేకసార్లూ అధిష్టానం అధేశాల మేరకు వేరే అభ్యర్థికి సీట్ల సార్ధుబాటూ కోసం తన టికెట్ ని కూడా త్యాగం చేసిన అద్దంకి దయాకర్ కు పార్టీ గుర్తించి గౌరవించడం పట్ల, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు యెప్పటికైనా సముచిత స్థానం దక్కతుంధనే ఆశాభావాన్ని పెంపొందించిన సిఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.హర్షం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగల శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు సతీష్,కోటేష్,కృష్ణా రెడ్డి,సరెళ్ళ వెంకటేష్,రాగం సుధాకర్,ప్రసన్న తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగామొల్లమాంబ585వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ కుమ్మరి సంఘ%శీ% అధ్యక్షులు సిలువేరు కృష్ణ ఆధ్వర్యంలో,తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మరి కుల ముద్దుబిడ్డ మొల్లమాంబ 585 వ జయంతి కార్యక్రమం ను ఘనముగా నిర్వహించడం జరిగింది. ముందుగా అధ్యక్షులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుల వారు మాట్లాడుతూ మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రి, వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మహాకవి అని కొనియాడారు. వారి జన్మదినము ను జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిలువేరు నరసింహ, పూషయ్య, వెంకటేశం,గాలయ్య, విజయ్ కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంతోషకర వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలి ఎస్సై మధు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...




హోలీ పండుగ సందర్భంగా గుర్రంపోడు ఎస్సై మధు ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లొద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు

# సిద్ధార్థ లో ముందస్తుగా హోలీ పండుగ వేడుకలు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 13 మార్చి 2025.



చెన్నారావుపేటజి మండల కేంద్రంలోని, సిద్దార్థ గురుకుల హైస్కూల్ లో ముందస్తుగా హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రంగులను చల్లుకొని ,శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రంగుల హోలీ పండుగ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జున్నుతుల కవిత, కు%శీ%డె రోజా, బొజ్జ స్వప్న , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును పున ప్రారంభించాలని వినతి

మాజీ సర్పంచి రెబ్బాసి మల్లయ్య ప్రజాగొంతుక న్యూస్ రాయికల్



గతంలో జగిత్యాల నుండి రాయికల్ మీదుగా ధావన్పల్లి గ్రామానికి నడిచే బస్సును మళ్ళీ తిరిగి ప్రారంభించాలని కట్కాపూర్ తాట్లవాయి దావన్పల్లి మరియు ఇతర తండాల నుండి రాయికల్ మండల కేంద్రానికి అవసర నిమిత్తం వచ్చే ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఎన్నో అవస్థలు పడుతున్నామని గతంలో నడిచిన బస్సును మళ్లీ తిరిగి పునః ప్రారంభించాలని మాజీ సర్పంచ్ రెబ్బాసు మల్లయ్య జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందించారు

# జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం ఆలూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మాజీ ఎస్ఎంసి చైర్మన్ జీవరత్నం పరీక్ష ప్యాడ్స్ పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదయ భాస్కర్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, వినోద్ కుమార్, శకరయ్య, మల్లేష్, నరహరి, సాగరిక తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి ప్రతినిధి, మార్చి 13:-



చిన్నంబావి మండలం లోని పెద్ద దొంగల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జుర్రు పరుశురాం యాదవ్, మంచి మనసు చాటుకున్నరు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్తులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ లను తన సొంత డబ్బులతో అందించడం జరిగింది. అదేవిధంగా కేజీబీవీ లోని పదవ తరగతి విద్యార్థులు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో 10/10, 9.9 మార్కులు సాధించినటువంటి వారికి మూడు వేల రూపాయలను బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు మంచిగా రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, శంకర్, శీను, రమేష్, శ్రీమాన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూముల సర్వేకు అంతా సిద్ధం...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గత నాలుగైదేళ్ళుగా గ్రామస్తులు, యువత చేస్తున్న కృషి,దానికి తోడు ఇటీవల ఆలయ చైర్మన్ ఐతగోని పరమేష్ గౌడ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి,, స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని కలిసి ఆలయ భూముల అన్యాక్రాంతం గురించి వివరించడంతో అధికారుల్లో చలనం మొదలైంది.ప్రభుత్వం సర్వేకు సిద్ధం అయ్యింది.వివరాల్లోకి వెళితే...గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలోని దేవాలయ భూములకు సర్వే నిర్వహించి హద్దు రాళ్ళు పాతుటకు ప్రభుత్వం సిద్ధం అయ్యింది.ఆయా సర్వే నెంబర్లలో భూములు కలిగి ఉన్న 41మంది రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు.ఈ నెల 21నుండి ఆలయ భూములకు సర్వే నిర్వహిస్తామని సంబధిత రైతులు అందుబాటులో ఉండాలని నోటీసులో పేర్కొన్నారు. అధికారులు చేపట్టబోయే సర్వేకు గ్రామ పెద్దలు సహకరించాలని,యువత అందుబాటులో ఉండాలని దేవాలయ చైర్మన్ పరమేశ్ గౌడ్ కోరారు.



# నీటి ఎద్దడిని తీర్చండి

మున్సిపల్ కమిసనర్ కు విన్నవించ్చుకున్న మున్సిపాలిటీ ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల మున్సిపాలిటీలోని 17 మరియు 18 వ వార్డుల్లో ఏర్పడ్డ నీటి ఎద్దడిని తీర్చాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది. కాలనీలో వారం రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని,దీనివల్ల నీరు సరిపోవటం లేదని, టాంకర్లను పెంచి మరింత నీటి సరఫరా చేయాలని విన్నవించగా,మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కాసోజు యాదయ్య చారి, పబ్బు రవీందర్ గౌడ్ కొండే నరసింహ,మెట్టు రామచంద్రారెడ్డి,సామ జైపాల్ రెడ్డి, చీరిక దామోదర్ రెడ్డి,పబ్బు వినోద్ గౌడ్,సప్పిడి హరీష్ రెడ్డి,కరెంటోతు సోను నాయక్,నర్సం శెట్టి రామకృష్ణ, సుభాష్,కొల్లి రామారావు,కృష్ణ, సప్పిడి వజ్రమ్మ,కురుమిద్దె నవ్య, మాధవుని వజ్రమ్మ,సబితా,జ్యోతి సరిత తదితరాల కాలనీవాసులు పాల్గొనడం జరిగినది. .



# ఎమ్మార్పీఎస్ మూడో రోజు రిలే నిరసన దీక్షలు..

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ అధ్యక్షతన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేవరకు వివిధ పోటీ పరీక్ష ఫలితాలు నిలిపివేయాలని గ్రూపు1 గ్రూప్2 గ్రూప్3 లతో పాటు ఏ ఒక్క ఉద్యోగం నియమకాలను భర్తీ చేయరాదని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఎంఎస్పి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ, మండల ఎంఎస్పి బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్ మాదిగ మర్రి కంటి గంగాధర్ మాదిగ,ఎం ఎస్ పి బోనకల్ మండలం మాజీ అధ్యక్షులు కంచర్ల ప్రభాకర్ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లూరి ప్రకాశం మాదిగ, ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు మర్రి కరణం మాదిగ, కోట కొండలరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





జాబ్ కార్డులు కలిగిన కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల హాజరు నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు.ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం తొందరగా పనులకు రావాలని కూలీలకు సూచించారు. జగిత్యాల జిల్లా మార్చి 31 వరకు 4 లక్షల పని దినాలు చేయాలని టార్గెట్ ఉందని జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులకు రావాలన్నారు.ఫారం ఫండ్,నీటి నిల్వ కందకాలు,పర్క్యులేషన్ ట్యాంక్ హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంలో వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మా,ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, టెక్నికల్ అసిస్టెంట్ వీణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ప్రశాంత్, గ్రామస్తులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

సూర్యాపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అజయ్ జనసేన

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 13) సూర్యాపేట:

నేడు పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అజయ్ జనసేన అన్నారు. జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పడిన జనసేన ఆవిర్భావ సభ కరపత్రాలను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణలో రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. పిఠాపురంలో జరిగే జన సేన ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు, అభిమానులు, తరలిరావాలని పిలుపునిచ్చారు. 2014 లో స్థాపించిన జనసేన పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందిందని తెలిపారు.2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు తెలంగాణలో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలన్నారు.జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నెమ్మూరి శంకర్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ గోకుల రవీందర్ రెడ్డి, ఖమ్మం ఇంచార్జీ మిరియాల రామకృష్ణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి, హుజూర్ నగర్ ఇంచార్జీ నాగేశ్వరరావు, ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నెమ్మాని మహేష్, వంశీ, ఆరాల రమేష్ యాదవ్, లోకేష్, శ్రవణ్, శంకర్, బానోతు వంశీ, పడిదల మహేష్, తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులు చేపట్టాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక):**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నేతాజీ నగర్ లో రూ 20 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతులను మెరుగుపరచేందుకు గత నాలుగేళ్లలో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో గచ్చిబౌలి డివిజన్ ను ఇంకా వేగంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకురాలు రాజేశ్వరమ్మ,జయ రెడ్డి,సీనియర్ నాయకులు రవి నాయక్,తిరుపతి, సంతోష్, శ్రీనివాస్,చారి,దశరథ్ నాయక్, గణేష్ నాయక్,నరసింహ యాదవ్, బాలరాజు సాగర్, శ్రీను,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడి నియంత్రించండి : అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక):



ఫీజుల దోపిడి నియంత్రించండి బోర్డు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (%ూా×ఖీణూ%) ఆధ్వర్యంలో అక్రమంగా నడిపిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఫీజుల దోపిడీ నియంత్రించాలని శేరిలింగంపల్లి ఎంఈఓ వెంకయ్య నాయక్ ని కలిసి ఏఐఎఫ్డిఎస్ పల్లె మురళి రాష్ట్ర అధ్యక్షులు వినతి పత్రం అందజేశారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో కార్పొరేటు పాఠశాలలు పుట్టగొడుగుల వేలుస్తున్నా కనీసం 10 పాఠశాలల్లో ఒక్కదానికి కూడా అనుమతులు ఉంటాయో లేదో తల్లిదండ్రులు తేల్చుకోలేని పరిస్థితి నెలకొన్నది కేవలం ఒక పాఠశాలకు పర్మిషన్ ఉంటే అనేక బ్రాంచ్లు పెట్టి విపరీతమైన ఫీజులతో తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల వీరు మోపే ఫీజుల వలన కుటుంబాల ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నమవుతున్నాయి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపట్టలేక ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేక దిక్కుతోచని పరిస్థితులలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గు చూపుతున్నారు ఇదే అదునుగా భావించిన ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ తల్లిదండ్రుల సంవత్సర ఆదాయానికి మించి పాఠశాలలు ఫీజులు ఉంటున్నాయి అంతేకాకుండా అడ్మిషన్ చేసుకునే సందర్భంలో అడ్మిషన్ ఫీజు పేరుతో 10,000 నుండి 50 వేల వరకు అదనంగా అక్రమంగా తల్లిదండ్రుల దగ్గర దోచుకుంటున్నారు అంతేకాకుండా ఒక సాధారణ ప్రైవేటు పాఠశాలలో ఒక నర్సరీ విద్యార్థి ఫీజు 45000 గా ప్రారంభమైతే స్కూల్ డ్రెస్సు బుక్స్ మరియు బస్సు ఫీజు తో కలిపి 85 వేల రూపాయలు అవుతుంది కొంచెం ఆట స్థలం ఉండి మంచి వాతావరణం ఉన్న స్కూళ్లలో నర్సరీ పిల్లవాడి ఫీజు 1,55000 బస్సు ఫీజు మరియు యూనిఫామ్ బుక్స్ 2 లక్షల రూపాయలు కేనరీ లాంటి స్కూల్లో మూడు సంవత్సరాల విద్యార్థికి వసూలు చేస్తున్నాయి.విద్యా హక్కు చట్టాన్ని ఏ ఒక్క స్కూల్ కూడా అమలుపరచడం లేదు విద్య లాభ పేక్ష లేని రంగం అయినప్పటికీ పాఠశాల యాజమాన్యాలు సంవత్సరానికి 40% నుండి 50% లాభాలు దండుకుంటున్నాయి అయిన ఇంకా ఏదో వెలితి కనీసం సంవత్సరానికి ఒక్కసారి నిర్వహించే అన్యువ డే కి అదనంగా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్నారు. ఎక్కడైనా క్రీడలు జరుగుతే దానికి పిల్లలు ఆడేది వారి పాఠశాల పేరుతో అయిన అదనంగా దానికి కూడా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తారు ఇట్లా చెప్పుకుంటూ పోతే ప్రతి దాంట్లో లాభాలు తప్ప విద్యార్థులు భవిష్యత్తు గురించి ఏ మాత్రం ఆలోచించవు ఈ కార్పొరేట్ బడులు ఈ విధంగా దోపిడీ చేస్తున్న పాఠశాలపై చర్య తీసుకుని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను రద్దు చేయాలని అనుమతులు ఉండి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఫీజులు దోపిడీ చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తమరికి విజ్ఞప్తి చేయడం జరిగింది. పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల చిట్టాని ఎంఈఓ గారికి సమర్పించాము వాటి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మధ్య తరగతి తల్లిదండ్రుల భరోసానివ్వాలని తమరికి వేడుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక):

భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది నిలుస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.వివేకానంద నగర్ డివిజన్ బస్తికి చెందిన ఎల్.వనిత అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని సంప్రదించారు.ఈ సందర్భంగా సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన 1,50,000/- లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాలను గురువారం బాధిత కుటుంబానికి జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు రాఘవులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు..




# 16న నిర్వహించే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణ పై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకున్న ఏకైక స్వార్థం నియోజకవర్గ అభివృద్దే నని నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎల్లప్పుడూ తాపత్రయపడతానని అన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం 800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకువచ్చి ఈ 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపించడంతో పాటు నియోజకవర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తీసుకోవడం కోసమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరారు మన నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలన్నా, ముఖ్యమంత్రి కి మన నియోజకవర్గం పై ఉన్న అభిమానాన్ని కాపాడుకోవాలన్న ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# శేరిలింగంపల్లిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గ లో అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని గురువారం జలమండలి ప్రధాన కార్యాలయంలో జీఎం అశోక్ రెడ్డి ని పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ లో అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజి సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరి చేయాలనీ , పెరుగుతున్న జనవాసలకు అనుగుణంగా కాలనీ వాసుల దాహార్తి ని తీర్చడానికి, మిగిలిపోయిన అసంపూర్తి మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము కొరకు అదనంగా నిధులు మంజూరి చేయాలని కోరారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు.అదేవిధంగా ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచి నీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజావాసరాలును దృష్టిలో పెట్టుకొని అదనపు మంచి నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పైన పేర్కొన్న సమస్యల పై సానుకూలంగా స్పందించడం జరిగినది. అదేవిధంగా డ్రైనేజి సమస్య పరిష్కారానికై %ఖ+ఞ% పైప్ లైన్ నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేస్తామని, అదనపు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తామని, హామీ ఇచ్చారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో

మహిళల రక్షణ కోసం ఉన్న ప్రత్యేక చట్టాలను అమలు చేయాలి

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక):




మియాపూర్ డివిజన్ లో స్టాలిన్ నగర్ లో ఎఐఎఫ్ డి డబ్ల్యు (%ూా×ఖీణఔ% ) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి భాగ్యమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప మాట్లాడుతూ ఎన్నికల హామీలో మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, మహిళలకు నెల కు 2500 ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు కేటాయించాలని, ఈ సృష్టి మీద మహిళా యొక్క ప్రాధాన్యత మహోన్నతమైనది గొప్పది. దానిలో భాగంగానే మహిళలు ఒక శ్రమ కూడా చాలా విలువైనది. స్త్రీ,పురుషులతో సమానంగా శ్రమ పడుతుంది. అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు మహిళా సంక్షేమానికి కేటాయించాలి, లేనియెడల రాష్ట్రంలో ఉన్న మహిళా మహిళా శక్తులను ఏకం చేసి పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అలాగే గృహహింస చట్టం 2005 నుండి మహిళా రక్షణ కోసం ఉన్న ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు తాండ్ర కళావతి, మహిళా సంఘం నాయకులు, జి శివాని, యం, రాణి, డి లక్ష్మి, లావణ్య, మొగులమ్మ, మరియు బస్తీ స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి : కైతాపురం జితేందర్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక):

కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని హఫీజ్ పేట్ కుమ్మర సంఘం అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ కోరారు. రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం హఫీజ్ పేట్ గ్రామం, కుమ్మర బస్తీలో హఫీజ్ పేట్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ మాట్లాడుతూ ....రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ కుమ్మర సంఘం నాయకులు సందపేట్ సత్తయ్య , కైతాపురం పాపయ్య , సందపేట్ సురేష్ , కైతాపురం కృష్ణ , సందపేట్ రాకేష్ , కైతాపురం కౌశిక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోట్విన్ఇంగ్కార్యక్రమం

ప్రజా గొంతుక ఎలిగేడు

ఒక పాఠశాల విద్యార్థులను వేరే పాఠశాలకు పిలిచి ఆ పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన పట్ల ఇలాంటి వసతులు ఉన్నాయని తెలియజేసే కార్యక్రమాన్ని ట్విన్ ఇంగు కార్యక్రమం అంటారని ఎలిగేడు విద్యాధికారి నరేంద్ర చారి అన్నారు గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సమగ్ర శిక్ష పెద్దపెల్లి వారి ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాంను నిర్వహించారు విద్యార్థులకు జ్ఞాన శాస్త్ర ప్రయోగాలు గ్రంథాలయం ఐఎఫ్ఎస్సి ప్యానెల్ గణితం సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు సోలార్ సిస్టం లైబ్రరీ రూమ్ సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ లాంటి అంశాలు ఆకట్టుకున్నాయి విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచి విద్యా బోధనపై అవగాహన కల్పించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ట్విన్ ఇంగూ ఆఫ్ స్కూల్ లాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాల సుల్తాన్పూర్ ప్రధానోపాధ్యాయుడు సంతోష్ రెడ్డి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత శ్రీనివాస్ ప్రభాకర్ రావు గీత ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





# మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి కిశుభాకాంక్షలు తెలిపిన

అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి గురువారం శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వచనం అందజేసిన అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధానార్చకులు, తెలంగాణ అర్చక సమాఖ్య ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం జెఎసి అధ్యక్షులు వలివేటి వీరభద్రశర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్,ఆలయం సహాయ అర్చకులు సాగర శర్మ, తదితరులు ఉన్నారు.

# లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల మండలంలో స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బరాజు గౌడ్ అన్నారు.గురువారం నాడు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ కాలనీ,లింగోజిగూడెం, మరియు అంకిరెడ్డి గూడెం, పంతంగి,ఆరెగూడెం,కుంట్ల గూడెం,నేలపట్ల గ్రామాలలో 100 కెవిఎ10 ట్రాన్స్ఫార్మర్లను నూతనంగా ఏర్పాటు చేసిన ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తెలంగాణలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్క తో మాట్లాడి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ ఇతర సమస్యల పరిష్కారం చూపడం జరుగుతుందని వారు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది,మండలంలోని కాట్రేవు ,ధర్మాజీగూడెం, మసీదు గూడెం,లింగోటం, గుండ్లబావి గ్రామాలలో కూడా బిగించడం జరుగుతుందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు,ముందస్తుగా వేసవికాలం దృష్ట్యా రైతులు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే గారు చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య మాజీ సింగిల్విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి మున్సిపాలిటీ అధ్యక్షులు సురవి నరసింహ గౌడ్ విద్యుత్ శాఖ డి ఈ మల్లికార్జున్ ఏడిఈ పద్మ ఎఈ సతీష్ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య గుండు మల్లయ్య గౌడ్ మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, రామలయ గుడిచైర్మన్ మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేశం, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, మాజీ సర్పంచ్లుజాల మల్లేష్ ఉదరి నరసింహ, ముద్దం సుమిత్ర సత్తయ్య, దేప రాజు, గోపన్న మహేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య, సామ వెంకటరెడ్డి, పాలమాకుల నరసింహ, గుండు లక్ష్మణ్, బోయ అంబేద్కర్, గోషిక నరసింహ, గోషికా రవి, చిరిక అంజిరెడ్డి, పాక చిరంజీవి తూర్పుంటి రవి, బోయ వెంకట్, బద్దం నరేష్, కొంతం వెంకట్ రెడ్డి,, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నగేష్, బండమీది వెంకటేశం, గుండు వెంకటేశం,చెరుకు లింగస్వామి గౌడ్ ,తూర్పునూరి రవి, కంచర కుంట్ల రామ్ రెడ్డి, ఎరుకల సాయి, చౌట లింగస్వామి, పాలమాకుల యాదయ్య, గుండు నరసింహ, బోయ యాదయ్య, బోయ ఆనందు, బాత రాజు యాదయ్య , వెల్ల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు సేవ చేయడం అదృష్టం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్.
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



వృద్ధులకు స్వచ్ఛందంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో గల వృద్ధాశ్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సంచార వైద్య వాహనంతో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వృద్ధుల కోసం తమ సంచార వాహనంతో సుమారు 120 వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా పరీక్షలు, మందులు అందజేసినట్లు వివరించారు. ఇది గ్రామీణ నిరుపేద వృద్ధులకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ, డాక్టర్ వై.అనిల్ రెడ్డి రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఈసీజీ తీసి, మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ చైర్మన్ డివి సురేష్ కుమార్, ట్రస్టీ ఆర్. స్వర్ణలత, అడ్వైజర్ ఎస్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా జిల్లా వైస్ చైర్మన్ దిడ్డీ బాలాజీ, డైరెక్టర్లు పి శ్రీనివాస్ రెడ్డి, కే ప్రభాకర్ రెడ్డి , జంపాల అంజయ్య,ఎస్ ఎన్ చారి, వృద్ధాశ్రమ మేనేజర్ ఐ పద్మ, సిస్టర్ వెంకమ్మ, లావణ్య, స్వచ్ఛంద సేవకులు ఎస్పి ఉపేందర్, స్పందన, రేణుక, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# .ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను

సన్మానించిన డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 13) సూర్యాపేట:



సమాజ సేవలో చల్లా లక్ష్మీకాంత్ సేవలు అభినందనీయమని ఉంద్రుగొండ గిరి దుర్గం డెవలప్మెంట్ చైర్మన్,ప్రముఖ వైద్యులు డాక్టర్ఊర రామ్మూర్తి యాదవ్ తెలిపారు.చల్లా లక్ష్మీకాంత్ సూర్యాపేట ఆర్య వైశ్య మహా సభ కోశాధికారిగా నియామకం ఐనా సందర్భంగా మిత్ర బృందం ఆద్వర్యంలో గురువారం ఆయన కార్యాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియామకం ఆ పదవి కే వన్నె తెస్తారని తెలిపారు. చిన్నతనం నుండి స్వయంకృషితో ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. పేద ప్రజలకు నిత్యవసర సరుకులు,అన్నదానాలు నిర్వహించడం తోపాటు ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందించారని కొనియాడారు. రాజకీయంగా అన్ని పార్టీలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాడని తెలిపారు. ముందు ముందు ఇంకెన్నో పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారు. రాజకీయాల్లో కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమించడము లో సరి ఐన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వసుందర ఫొటో స్టూడియోలో దొంగతనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వసుంధర ల్యాబ్,ఫోటో స్టూడియో లొ అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షాపులోకి చొరబడి ఒక కెమెరా,ఒక ప్లష్,1500 రూపాయలను దోచుకెళ్ళినట్లు షాప్ నిర్వాహకులు తెలిపారు.రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసివేసి ఇంటికి వెళ్లి ఉదయం వెళ్లి చూడగా షాప్ తాళాలు పగలగొట్టి అందులో 20వేల రూపాయల గల కెమెరా,కెమెరా ఫ్లాష్,1500 రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు షాప్ యాజమాని చింతల గణేష్ స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 13 (ప్రజాగొంతుక)



: శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు,కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,కార్యకర్తలకు,కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీల వాసులకు, పాత్రికేయ మిత్రులకు ,ఆత్మీయులకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రకృతి అనేక రంగులతో సింగారించుకునే సమయం, అదే వసంతోత్సవం.. హోలీ పర్వదినం అని, హోలీ మన జీవితాలలో ఆనంద పరిమళాలను ,సుఖ, శాంతి సౌభాగ్య విజయాలను నింపాలని మనసారా కోరుకుంటున్నాను అని, హోలీ రంగుల వేదజల్లిక అని, సహజ సిద్ధ రంగుల ను వాడుతూ, అన్ని రకాల జాగ్రతలు పాటిస్తూ పిల్ల పాపాలతో కుటుంబ సభ్యుల మధ్య సుఖ సంతోషాలతో హోలీ పండుగను జరుపుకోవాలని ప్రజలకు గాంధీ తెలిపారు.

# ఆ నీరు మా పంటలకు ఆధారం

నీటిని నిలిపేస్తే ఎండేను పంట అంతా...
ప్రజా గొంతుక న్యూస్ మార్చి 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(చుంచుపల్లి) మండలంలోని పెన గడప, రాంపురం రైతుల పంటలకు సాగునీరు లేక. ఆర్థిక పరిస్థితి బాగున్న రైతులు బోర్ల ద్వారా వ్యవసాయం చేస్తుండగా.. బోర్లు వేసుకొని స్తోమత లేక సమీపంలోని ఎర్రచెరువు, పెద్ద చెరువు, క్రిష్ణారాయుడు చెరువులపైనే ఆధారపడి పంటలు వేసుకుంటున్నారు ఈ ఏడాది అనుకున్నంత వర్షాలు లేకపోవడంతో చెరువులన్నీ నీళ్లు లేక ఎండిపోయాయి సింగరేణి ఏరియా పరిధి లోని జీకే (గౌతమ్ ఖని) ఓసీ నీటిని నుంచి బయటికి పంపిస్తున్న నీటినే సాగునీ రుగా వాడుకొని వరి రెండు పంటలు పండించుకుంటున్నారు. అయితే ఓపెన్ కాస్ట్ నీటిలో పీహెచ్(పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) లెవల్స్ ఓసీలో నీటిని విడుదల తక్కువగా 3 శాతమే ఉండడంతో పంటలకు అందడం ఇబ్బందిగా మారుతున్నది. జీకే ఓసి మూసివేయడంతో అందులోని నీటిని పంపుల ద్వారా అధికారులు బయటికి పంపిస్తుంటారు. ఆ నీటిని సమీపంలోని ఎర్ర చెరువు, పెద్దచెరువు, క్రిష్ణారాయుడు చెరువుల్లోకి వెళ్తాయి . అ నీరు నిల్వ ఉండడంతో ఐరన్ పైరటీస్ చేరి చిలుము నీరుగా మార డమే కాకుండా ఆ నీటిలో పీహెచ్ లెవల్స్ సైతం తక్కు వగా ఉన్నప్పటికీ రైతులకు వేరే ప్రత్యామ్నాయం లేక పోవడంతో ఈ నీటిని వాడడంతో పంట దిగు బడి తగ్గుతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓసీ నుంచి వచ్చే నీరు సాగునీరుకు ఉపయోగపడే విధంగా ఉండాలని గతంలో కలెక్టర్, ఎన్విరాల్మెంట్ అధికారులకు కొంతమంది రైతులు ఫిర్యాదులు చేశారు. కొన్ని వందల ఎకరాలకు నీరు అందిస్తున్న సింగరేణి యాజమాన్యం పీహెచ్ లెవల్ను పెంచే పరికరాలు, తీసుకువచ్చే రైతులకు నీటిని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పిఎస్ లెవల్ పెరగకపోవడంతో సింగరేణి అధికారులు ఆ నీటిని మరలించకుండా ఆపడంతో ఓసి నుండి వచ్చే నీటి నమ్ముకొని పంట వేసుకున్నామని పంట చేతికి వచ్చే సమయంలో సింగరేణి అధికారులు నీటిని నిలిపివేయుడం తో వరి పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు భయాందోళనకు గురవుతున్నారు సింగరేణి జనరల్ మేనేజర్ ,అధికారులు స్పందించి పొలాలకు నీళ్లు మరలించే విధంగా కృషి చేయాలని పెనగడప రాంపురం అంబేద్కర్ నగర్ రైతులు కోరుకుంటున్నారు మన్నె వెంకన్న ,సుధాకర్, భాస్కర్, కుంచం శ్రీను, రాజు, మాన్నె రవి ,ఎల్లయ్య లక్ష్మణరావు ,వెంకటేశ్వర్లు, చింత రమేష్ ,నాగేశ్వరరావు, నరసింహారావు, శ్రీను, నగేష్, నీటిని విడుదల చేయాలని కోరుతున్న రైతులు



# శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము - పెద్దచింతరేవుల.

హుండీల లెక్కింపు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు తేది:13-03-2025 గురువారం రోజున హుండీల లెక్కింపు చేయగా ఒక సంవత్సరం మొత్తం నకు గాను ఆదాయం రూపాయలు 9,38,200 /- తొమ్మిది లక్షల ముప్పైఎనిమిది వేలా రెండు వందలు వచ్చినదని జోగులాంబ గద్వాల జిల్లా పరిశీలకురాలు శ్రీమతి వెంకటేశ్వరి గారు దేవాదాయ ధర్మాదాయ శాఖ, వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ సి. గిరి రావు గారు ,ఆలయ కార్య నిర్వహణ అధికారిని శ్రీమతి కవిత గారు మరియు ఆలయ అర్చకులు శ్రీ కిష్టాచారి గారు తెలిపారు

:ఇట్లు:-

శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం - పెద్దచింతరేవుల, ధరూర్ మండలం - జోగులాంబ గద్వాల జిల్లా.

# కొండమల్లేపల్లి మండల ప్రజలందరికిహెలీశభాకాంక్షలు

దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాజీ ఎంపీపీ కొండమల్లేపల్లి.
ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 13, కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండల ప్రజలందరికి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారు హెలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హెరీలీ పండుగ స్వాగతం పలుకుతుందని రేఖా శ్రీధర్ రెడ్డి గారు అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెరీలీ రూపంలో స్వాగతం పలికే భారతీయసంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెరీలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.



# వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామం ఎస్సీ కాలనీ అంబేద్కర్ యువజన సంఘం పక్కన ఎస్ వి ల్యాబ్ సౌజన్యంతో మరియు గ్రామపంచాయతీ నిధులతో వాటర్ ప్లాంట్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఎస్.వి ల్యాబ్ డీజీఎం హెచ్ఆర్ కోడాలి అచ్యుత్ ఎస్.వి ల్యాబ్ జీఎం శివరామకృష్ణ గ్రామ సెక్రెటరీ జలంధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్ మాజీ ఎంపీటీసీ జిల్లా ఈశ్వరమ్మ వెంకటేశం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ గడ్డం అశోక్ గుర్రం రాఘవేంద్ర గుర్రం మోహన్ రెడ్డి గడ్డం నరసింహ జల్ల పద్మ ఎర్రగుంట సర్వమ్మ ఊదరి నరసింహ ఎర్రగుంట నరసింహ ఎర్రగుంట శంకర్ ఎర్రగుంట బాబు తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

# టిప్పర్లకు నెంబర్లు లేవు...డ్రైవర్లకు లైసెన్సులు లేవు

## అర్ధరాత్రి మట్టి తోలకాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులు ఎవరు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం సాయంత్రం 6 గంటల నుండి గురువారం తెల్లవారు జాము వరకు విచ్చలవిడిగా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం నుండి ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా మట్టిని సుమారు 18, 20 టిప్పర్లతో తరలిస్తూ మట్టి మాఫియా అమ్మకాలు జరుపుతుండడం, ఎలాంటి పర్మిషన్లు లేకుండా అర్ధరాత్రి పూట తోలకాలు జరుపుతూనే మరోపక్క కనీసం డ్రైవర్లకు లైసెన్సులు లేవు, టిప్పర్లకు నెంబర్ ప్లేట్లు కూడా కనబడకుండా (లేకుండా) నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తున మట్టి తోలకాలు జరుగుతున్న కనీసం కన్నెత్తి చూడని యంత్రాంగం ఒకపక్క జిల్లాస్థాయిలో మైనింగ్ భూగర్భ గనుల శాఖ జిల్లాకే పరిమితమై ఉండడం మరోపక్క, కింది స్థాయిలో ఏ స్థాయి అధికారి ఉన్నా ఖద్దర్ చొక్కాకి సలాం చేస్తూ ఉండడం రెడ్డి గారి తాలూకా అంటే వదిలేసే బదులు అక్రమాలు కళ్ళకు కనబడ్డ కనపడనట్లు వదిలేయడం పరిపాటిగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో కొనసాగుతుంది కొంతమంది 100 కు కాల్ చేసి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఆగి ఉన్న లారీని ఢీకొన్న అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్. ఆటో డ్రైవర్ నాలుగు రోజుల క్రితం నుండి లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ అర్ధరాత్రి పూట అక్రమ మట్టి తోలకాలు జరిపే లారీలకు ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశతో డ్రైవింగ్ లైసెన్స్ లు కూడా లేకుండానే టిప్పర్ కి డ్యూటీ ఎక్కి గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో హుజూర్ నగర్ పట్టణంలోని మల్లన్నగర్ సమీపంలో ఆగి ఉన్న లారీని అర్ధరాత్రి పూట అక్రమ మట్టి తోలకాలు జరుపుతున్న టిప్పర్ డ్రైవర్ ఢీకొనడంతో డ్రైవర్ కి రెండు కాళ్లు దెబ్బతిన్నాయి. డ్రైవర్ మెరుగైన వైద్యం కోసం కోదాడ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో భారీగా దెబ్బతిన్న టిప్పర్ను క్రేన్లతో తొలగిస్తూ రోడ్డు నుంచి తొలగించి హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ కు తరలించి పోలీసులు భద్రపరిచారు.







# తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు ఎకో ఫ్రెండ్లీ హెూలీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల హెూలీ పండుగ సందర్భంగా మండల పరిధిలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం ముందస్తు హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారులు వినూత్నంగా పాఠశాల ప్రాంగణంలోని రంగు రంగుల పువ్వుల రెక్కలతో, రంగు పేపర్లను విసిరి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చర్ల మండల ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివీ.రమణ మాట్లాడుతూ చిన్నారులకు హెూలీ శుభాకాంక్షలు తెలియచేసి రసాయనాలు కలిపిన రంగులను వాడే బదులు సహజ సిద్ధమైన పువ్వులు, ఆకులు, పసుపు వంటి వాటితో రంగుల మిశ్రమాలను తయారు చేసి పండుగ జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎం అయిన తుర్రం జ్యోతి, ఉపాధ్యాయులైన జయమ్మ, మంజులవాణి,కళ్యాణి యాదగిరి, సురేష్ బాబు,పిడి శ్రీను పాల్గొని చిన్నారులు పండుగ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేసారు. చిన్నారులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని కృషి చేస్తే జీవితం సప్తవర్ణ శోభితం అవుతుందని ఆకాంక్షించారు.

# అక్రమ అరెస్టులతో రైతు ఉద్యమాలను ఆపలేరు

ప్రజా గొంతుక మార్చి 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్.మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు,కార్పొరేట్, కంపెనీలకు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాదు వెళుతున్న రైతు నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం సారి కాదని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రద్దు చేసిన 3 చట్టాలను ప్రతిబింబించే విధంగా జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాలో కనీస మద్దతు ధరల చట్టం కానీ కొనుగోలుకు గ్యారెంటీ కాని లేదు రైతుల కోసం కాకుండా కార్పొరేట్ లకు వ్యవసాయ రంగాన్ని తాకడు పెట్టే విధంగా ఉందని అన్నారు కావున అరెస్టు చేసిన రైతు నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.



# హనుమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

హనుమాన్ ఫౌండేషన్ చైర్మన్ కొండూరు ధర్మేందర్ గౌడ్ 28వ జన్మదిన పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో తంగడపల్లి ఐదవ వార్డులో దాదాపుగా 80 మంది వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. వార్డులో చలివేంద్రం ఏర్పాటు చేశారు అదేవిధంగా 150 మంది వితంతువులకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది తంగడపల్లి గ్రామ యువ నాయకులు కొండూరు ధర్మేందర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మేందర్ మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని నా శక్తి మేరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు చేస్తానని హామి ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొండూరు వెంకటయ్య గౌడ్ ఉబ్బు వెంకటయ్య కేతరాజు అచ్చయ్య రావుల స్వామి బత్తులలింగస్వామి బాలగోని వెంకటేష్ ఇప్ప వెంకటేష్ బండి వెంకన్న కందుల పుల్లయ్య కందుల వెంకటయ్య నక్క కొండయ్య మరియు మున్సిపాలిటీ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు








# మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ లు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు . ఈ హోలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.



# బీరప్ప కామరతి పండుగకు భారీ విరాళం....

## దైవభక్తి చాటుకున్న మాజీ సర్పంచ్ దంపతులు.....

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి పండుగ సందర్భంగా దైవభక్తి తో తాజా మాజీ సర్పంచ్ శ్రీ మేకల కవితా రాజు ఒక లక్ష 16 వేల116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బీరప్ప కామరతి దేవుళ్లను దర్శించుకుని ప్రత్యేక మొక్కలను చెల్లించారు. గ్రామ ప్రజలు మరియు గొల్ల కురుమ కుల బంధువులు అందర్నీ చల్లగా చూడాలనిఆదేవునికోరారు. ఈసందర్భంగాపెద్దకురుమమేకలమల్లేశం,పెద్దగొల్లఅబ్బసానికుమారస్వామి ,షారి కురుమ బెజాడి రామచంద్రం,షారి గొల్ల బాదం రాములు,బెజాడి నాగరాజు , సనికరాజు,బాదం శ్రీనివాస్,అబ్బసాని వేణు,బాదం మల్లయ్య,జన్నె సిద్ధులు, అబ్బసాని లక్ష్మణ్,మేకల బాబు, మేకల వీరస్వామి,స్థానిక కనకరాజు, మేకల బీరయ్య,అబ్బసాని అంజి, పయ్యావుల శ్రీను,బెజాడి మల్లేశం, మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మూరి ప్రతాపరెడ్డి కి మాతృవియోగం...

## కొమ్మూరి సత్తమ్మకు ఘన నివాళులు అర్పించిన బచ్చన్నపేట నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి మాతృమూర్తి కొమ్మూరి సత్తమ్మ గురువారం రోజున అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న, జంగిటి విధ్యనాథ్, గిద్దల రమేష్, కర్ణకార్ రెడ్డి, సందెల రాము తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

## టిబిఎన్ఆర్ కేఎస్ మండల అధ్యక్షుడిగా జెర్రిపోతుల రాజు ఏకగ్రీవ ఎన్నిక




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో టిబిఎన్ఆర్ కేఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కొమ్మ గళ్ళ కృష్ణ వహించగా ముఖ్యఅతిథిగా టిబిఎన్ఆర్ కేస్ జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య పాల్గొని మండల అధ్యక్షున్నిగా జెర్రిపోతుల రాజును ప్రకటించి అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికులు ఐక్యతతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని వెల్ఫేర్ బోర్డులో చైర్మన్ ను భవన నిర్మాణ కార్మికున్నే కేటాయించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి 5,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఈఎస్ఐ హాస్పటల్ సౌకర్యం కల్పించాలని మరియు మీ సేవ ద్వారా లేబర్ కార్డులను అందిస్తున్న సేవలను నిలిపివేయాలని వారుకోరారు, మరియు ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు జెరిపోతుల రాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి కార్మికునికి పేరుపేరునా కృతజ్ఞతలుతెలుపుతూ నాకు ఇచ్చినటువంటి ఈ పదవికి న్యాయం చేస్తానని భవన నిర్మాణ రంగంల అందరికి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తనని వారు అన్నారుఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, దామర బాల నర్సయ్య వేములవాడ వెంకట చారి, మేడిపల్లి వెంకటేష్,మండలం ప్రధాన కార్యదర్శితుడుం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కాసాల కరుణాకర్, గడ్డం అచ్చయ్య, బొడ్డు బాబు, ప్రచార కార్యదర్శులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, జెర్రిపోతుల అంజయ్య,దేవి కరుణాకర్, కోశాధికారి కుకుడాల పుల్లయ్య, కార్యదర్శులు, కొన్నే రాములు, నామోజు శ్రీనివాస్, కర్రె రవికుమార్, కార్యవర్గ సభ్యులు, గణేష్,కనకయ్య కుక్కుడాల పాండురంగం, మానపల్లి భూమయ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

